
## ఆగస్టులో నెట్టింట హవా..

సోషల్ మీడియాలో భారతీయ ప్రముఖుల హవా కొనసాగుతోంది. సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఆగస్టు నెలకు గాను భారత్‌లో అత్యధికంగా చర్చల్లో నిలిచిన ప్రముఖుల జాబితాను తాజాగా విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ మొదటి స్థానంలో నిలవగా, టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ రెండో స్థానాన్ని దక్కించుకోవడం విశేషం.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక




సూర్యాపేట | శుక్రవారం | 05-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:170 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### దాచిపెట్టాల్సిన
# రహస్యమేమీ లేదు

- మోదీతో కారు ప్రయాణంపై స్పందించిన పుతిన్
- అందులో పెద్ద రహస్యమేమీ లేదన్న రష్యా అధ్యక్షుడు
- ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానన్న పుతిన్

షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే కారులో ప్రయాణిస్తూ మాట్లాడుకున్న విషయం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ ఏకాంత భేటీలో వారిద్దరూ ఏం చర్చించుకున్నారనే దానిపై నెలకొన్న ఉత్కంఠకు పుతిన్ తాజాగా తెరదించారు. ఆ సంభాషణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తావన వచ్చినట్లు ఆయన వెల్లడించారు. చైనా పర్యటన ముగించుకున్న అనంతరం పుతిన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి, మోదీతో కారులో జరిగిన సంభాషణ గురించి ప్రశ్నించగా, "అందులో దాచిపెట్టాల్సిన రహస్యమేమీ లేదు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో నాకు జరిగిన చర్చల గురించి ప్రధాని మోదీకి వివరించాను" అని పుతిన్ స్పష్టం చేశారు. ఇటీవల ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశంపై పుతిన్, ట్రంప్ అలాస్కాలో సమావేశమయ్యారు. ఆ భేటీ వివరాలను కూడా పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ కేవలం 30 సెకన్ల పాటు 'బ్రోకెన్ ఇంగ్లీష్'లోనే జరిగిందని తెలిపారు. "ట్రంప్‌ను ఆరోగ్యంగా చూసినందుకు సంతోషంగా ఉందని ఆయనతో చెప్పాను" అని పుతిన్ పేర్కొన్నారు.

### పేదల ఆత్మగౌరవాన్ని
# కాపాడుతున్నాం


## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

- పేదల సొంతింటి కల నెరవేర్చాం
- వచ్చే పదేండ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం సీఎం రేవంత్ రెడ్డి
- డబుల్ ఇండ్లతో మభ్యపెట్టిన టీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి
- బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం
- హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదు
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడింది



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 (నిజం చెప్పుతాం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ,హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి,రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘు రాం రెడ్డి లతో కలిసి బుధవారం ఆ పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి గారికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని సీఎం తెలిపారు.



### హైదరాబాద్ గణేశ్ నిమజ్జనానికి
# హాజరుకానున్న అమిత్ షా

- హైదరాబాద్ గణేష్ నిమజ్జనానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి
- విమానాశ్రయం నుంచి నేరుగా ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకోనున్న అమిత్ షా
- హోటల్‌లో బీజేపీ ముఖ్య నేతలు, భాగ్యనగర్ ఉత్సవ సమితితో భేటీ కానున్న అమిత్ షా

**హైదరాబాద్,సెప్టెంబర్04,(నిజం చెప్పుతాం)**

భాగ్యనగరంలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ నిమజ్జన శోభాయాత్రకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 6న జరిగే ఈ మహా నిమజ్జన కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని వీహెచ్‌పీ తెలంగాణ విభాగం ప్రకటించింది. ఈ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు నగరవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు.

### పోలీసుల ఆంక్షలపై
# రాజాసింగ్ ధ్వజం

- గణేశ్ నిమజ్జనాలను ఉద్దేశించి రాజాసింగ్ వ్యాఖ్యలు
- డీజేలు, బ్యాండ్లు వద్దనడానికి పోలీసులు ఎవరని ప్రశ్న
- హిందూ పండుగలపై ఆంక్షలు సరికావన్న రాజాసింగ్



**హైదరాబాద్,సెప్టెంబర్04,(నిజం చెప్పుతాం)**

హిందూ పండుగల సందర్భంగా పోలీసులు విధిస్తున్న ఆంక్షలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు ఏ విధంగా జరుపుకోవాలో చెప్పడానికి మీరెవరంటూ పోలీస్ కమిషనర్, డీజీపీని ఆయన సూటిగా ప్రశ్నించారు. హిందూ పండుగలు వచ్చినప్పుడల్లా డీజేలు, బ్యాండ్లు పెట్టవద్దంటూ ఆంక్షలు విధించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, రాబోయే గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని రాజాసింగ్ పోలీసుల వైఖరిపై విమర్శలు గుప్పించారు. "ఏదైనా హిందూ పండుగ వస్తే చాలు, పోలీసులు ఆంక్షల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. డీజేలు పెట్టొద్దు, బ్యాండ్ పెట్టొద్దు అంటారు. మా పండుగలు ఎలా చేసుకోవాలో మీరే నిర్ణయిస్తారా?" అని పోలీసు ఉన్నతాధికారులను ఆయన నిలదీశారు.

### 50 కోట్ల యూజర్ల మార్కు దాటిన
# జియో

- రూ.349 లేదా అంతకంటే ఎక్కువ ప్లాన్లలతో ఉన్న వినియోగదారులకు 5 జీ డేటా ఉచితం
- ఉచితంగా జియో హోం సేవలు
- రూ.349 ప్లాన్ ను 12 నెలలు తీసుకుంటే అదనంగా నెల ఉచితం




**సెప్టెంబర్04,(నిజం చెప్పుతాం)**

దేశంలో అగ్రగామి టెలికాం సంస్థ రిలయన్స్ జియో.. తన తొమ్మిదవ వార్షికోత్సవాన్ని (సెప్టెంబర్ 5) పురస్కరించుకొని వినియోగదారులకు అనేక బంపర్ ఆఫర్లు ప్రకటించింది. తమ యూజర్ల సంఖ్య 50 కోట్ల మార్కును అధిగమించిందని ప్రకటించిన జియో.. ఈ మైలురాయిని పురస్కరించుకుంటూ ప్రత్యేక ఆఫర్లు అందుబాటులోకి తెచ్చింది.

### హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు
# సహించేది లేదు

## కల్వకుంట్ల కవితకు పద్మా దేవేందర్ రెడ్డి తీవ్ర హెచ్చరిక

- కవిత సస్పెన్షన్‌ను స్వాగతించిన పద్మా దేవేందర్‌రెడ్డి
- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత నడుస్తున్నారని ఆరోపణ
- తన గొయ్యి తానే తవ్వుకున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు
- కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలబెట్టుకోలేకపోయారన్న పద్మ
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్04, (నిజం చెప్పుతాం)**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ నాయకురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని తాను పూర్తిగా స్వాగతిస్తున్నానని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనాన్ని హరీశ్‌రావు ఎండగడుతుంటే... ఆయన సీఎం రేవంత్ రెడ్డి కాళ్లు మొక్కారంటూ కవిత ఆరోపించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. హరీశ్‌రావుపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. గతంలో కవిత నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కూడా పార్టీలోని ముఖ్య నేతలకు సమాచారం ఇవ్వలేదని పద్మా దేవేందర్‌రెడ్డి గుర్తుచేశారు. ఆమె ప్రవర్తన మొదటి నుంచి పార్టీకి నష్టం కలిగించేలా ఉందని విమర్శించారు. కేసీఆర్ కుమార్తెగా పార్టీలో లభించిన గౌరవాన్ని కవిత నిలుపుకోలేకపోయారని అన్నారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారని ఎద్దేవా చేశారు. ఆమె చర్యలు స్వయంకృతాపరాధమేనని పేర్కొన్నారు.

### నేడు రాష్ట్ర వ్యాప్తంగా
# రేషన్ షాపుల బంద్

- ఎన్నికల హామీలు నెరవేర్చడం లేదని డీలర్ల ఆరోపణ
- నెలకు రూ.5 వేల గౌరవ వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్



**హైదరాబాద్,సెప్టెంబర్04, (నిజం చెప్పుతాం)**

తెలంగాణలో రేషన్ పంపిణీపై రేపు ప్రభావం పడనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ, రేషన్ డీలర్లు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రేపు రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి.

### రికార్డు స్థాయికి పెరిగిన
# బంగారం ధర

- హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,06,980



**హైదరాబాద్,సెప్టెంబర్04, (నిజం చెప్పుతాం)**

బంగారం ధర చరిత్రలో ఎన్నడూ లేనంత గరిష్ఠ స్థాయికి చేరింది. దేశీయ మార్కెట్లో పసిడి రేట్లు ఆల్ టైమ్ రికార్డును నమోదు చేశాయి. ఈరోజు 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ. 1,06,980కి చేరింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు.

### మున్సిపల్ ఎన్నికలకు
# రంగం సిద్ధం

- ఎన్నికల ప్రక్రియ ప్రారంభించిన రాష్ట్ర ఎన్నికల సంఘం




- వచ్చే ఏడాది మార్చి 17తో ముగియనున్న పాలకవర్గాల పదవీకాలం
- సన్నాహకాలకు షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ
- 2026 జనవరిలోగా ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశం

02

# మున్సిపల్ ఎన్నికలకు కసరత్తు షురూ

ఏపీలో మరోసారి ఎన్నికల వాతావరణం నెలకొననుంది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తు ప్రారంభించింది. పలు మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం సమీపిస్తుండటంతో ఎన్నికల సన్నాహకాలు వెంటనే మొదలుపెట్టాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి బుధవారం లేఖతో పాటు ఎన్నికల సన్నాహక షెడ్యూల్‌ను కూడా పంపారు. 2021లో ఎన్నికలు జరిగిన 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలు/నగర పంచాయతీల ప్రస్తుత పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 17వ తేదీతో ముగియనుందని తన లేఖలో నీలం సాహ్నీ స్పష్టం చేశారు. మున్సిపల్ చట్టం ప్రకారం, పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని ఆమె గుర్తుచేశారు. ఈ నేపథ్యంలోనే పంచాయతీల విలీనం, అప్‌గ్రేడేషన్ వంటి పనులపై దృష్టి సారించి ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలని ఆదేశించారు.ఎన్నికల సన్నాహకాలకు సంబంధించి ఒక స్పష్టమైన షెడ్యూల్‌ను కూడా ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీని ప్రకారం, వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్), రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను అక్టోబరు 15 నాటికి పూర్తి చేయాలని సూచించారు. నవంబరు 15 లోపు వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని, నవంబరు 30 నాటికి పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలని ఆదేశించారు. డిసెంబరు 15 నాటికి రిజర్వేషన్ల ప్రక్రియను ముగించి, డిసెంబరు చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. మొత్తం మీద, 2026 జనవరి నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం..



రామగుండం సెప్టెంబర్ 4, (నిజం న్యూస్) రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన, శాసనసభ్యుల కార్యాలయంలో.. రామగుండం నియోజకవర్గ గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో..స్థానిక పోలీస్ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు,మున్సిపల్ అధికారులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రాబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా,ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి కావడానికి అన్ని విభాగాల సమన్వయంతో.. ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు.అంతేకాకుండా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన రోడ్డు సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్,తాగునీరు,వైద్య సదుపాయాలు, అగ్నిమాపక వాహనాలు, శానిటేషన్,భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గణేష్ నిమజ్జన సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు తగిన బందోబస్తు కల్పించాలని, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత మరియు భద్రత చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అన్నారు.భక్తులు ఆనందంగా,ప్రశాంతంగా ఉత్సవాన్ని పూర్తి చేసుకునేలా,ప్రతి చిన్న విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,అధికారులతో కలిసి,సమన్వయం చేసుకుంటూ..ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

# పెన్షన్ సాధకుడు బొగ్గు గని కార్మికుల ప్రియ నేత, యూనియన్ కొమురయ్య




రామగుండం సెప్టెంబర్ 4, (నిజం న్యూస్) సెప్టెంబర్ 5, యూనియన్ కొమరయ్య వర్ధంతి.ఈ సమాజంలో కొంతమంది నాయకులు కార్మికులకు జీవితాంతం పాటుపడిన,వారిలో ప్రథమ స్థానం ఏఐటీయూసీ,కమ్యూనిస్టు నాయకులు మనుబోతుల కొమరయ్యకి దక్కుతుంది.ఈయన ఉమ్మడి ఖమ్మం జిల్లా బొగ్గు గనుల నిలయమైన ఇల్లందు పట్టణంలో..బొగ్గు గని కార్మిక కుటుంబంలో 12.6.1928న జన్మించాడు.చిన్నప్పటినుంచి వామపక్ష భావాలకు ఆకర్షితుడై కమ్యూనిస్టు సాహిత్యం చదివినారు. 1940 సంవత్సరంలో కొత్తగూడెం సింగరేణి కాలరీస్ కంపెనీ వారి మెయిన్ వర్క్ షాపులో ఉద్యోగంలో చేరిన, సమయంలో బొగ్గు గని కార్మికుల శ్రమ దోపిడీని చూసి చలించిపోయారు. ఆనాటి కార్మిక సంఘ నాయకులైన దేవూరి శేషగిరిరావు,మక్దుం మోహినోద్దీన్,రాజా బహదూర్ గౌర్,కె.ఎల్ మహేంద్ర సన్నిహితం తో 1942 మే1న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపకులలో ఒకరిగా నిలిచారు.కేవలం బొగ్గు గని కార్మికుల హక్కులకే కాకుండా నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా జరిగిన భూమి కోసం,భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారు.దాదాపు 44 సంవత్సరాలు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)కి ప్రధాన కార్యదర్శిగా ఉ ండి యూనియన్ కొమురయ్యగా కార్మికులచే పిలవబడినాడు.బొగ్గు గనుల్లో ప్రైవేటీకరణ,కాంట్రాకికరణ కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు.భారత దేశంలో బొగ్గు పరిశ్రమ జాతీయకరణ చెందిన తరువాత 1974 లో మొట్టమొదటి జాతీయ బొగ్గు వేతన కమిటీ శాశ్వత సభ్యునిగా ఎన్నికైన తరువాత కార్మికులకు ఇంక్రిమెంట్లు,బోనస్, కోల్ ఇండియా లోని కార్మికుల కంటే అదనంగా సింగరేణి కార్మికులకు ఒక ఇంక్రిమెంట్ ఎక్కువగా రఘునాథ్ రెడ్డి అవార్డ్ ద్వారా ఇప్పించిన ఘనత కొమరయ్యకి దక్కుతుంది.1976 లో ఎమర్జెన్సీ డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగం ఇప్పించారు.1981లో ఉద్యోగ విరమణకు రెండు సంవత్సరాలకు ముందే రాజీనామా చేస్తే,వారసత్వ ఉద్యోగాలు ఇప్పించారు.బొగ్గు రంగంకు సంబంధించిన కార్మికులకు రేగే కమిటీ,మజుందార్ కమిటీలలో సభ్యునిగా ఉండి కార్మికులకు హక్కులు కల్పించారు. సింగరేణి కార్మికులకు సమ్మె చేయించి వృత్తి పన్ను రద్దు చేయించాడు.1990 ప్రాంతంలో దాదాపు.. 1800 మంది కాంట్రాక్టు కార్మికులకు పర్మెంట్ చేయించాడు. కార్మికుడు మరణిస్తే అతని ఖ్వాటర్ వారసునికి అలాట్ చేయించాడు.1992 లో..సింగరేణి నష్టాలు వస్తున్నాయని ఖాయిల కంపెనీగా మూసివేసి, దిశలో కార్మికులను చైతన్యపరిచి అధిక ఉత్పత్తి తెప్పించి సంస్థ ఉ ంటేనే కార్మికులకు హక్కులు,సౌకర్యాలు ఉ ంటాయని ప్రభోదించి సంస్థను కాపాడిన మహనీయుడు.కార్మికుడు పని దిగిపోయిన తరువాత ఎటువంటి ఆర్థిక భద్రత లేనిచో ఎటువంటి ఆదరణ లభించదని తెలుసుకొని మొట్టమొదటి సారిగా.. సింగరేణి కార్మికులకు పెన్షన్ కావాలని పోరాడిన వ్యక్తి మనుబోతుల కొమరయ్య.ఆయన చేసిన కృషి ఫలితమే 1998 నుంచి,బొగ్గు గని కార్మికులకు పెన్షన్ లభిస్తుంది కనుక ఆయనను కార్మికులు పెన్షన్ ప్రదాత అని కొనియాడబడుతున్నాడు.సింగరేణి కార్మికులకు కాకుండా సిమెంట్,విద్యుత్, కాగితం,రవాణా,ఉక్కు రంగాలలో యూనియన్ స్థాపించి వారి హక్కులు, మెరుగైన వేతనాలకు పోరాడినారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏఐటీయూసీ ఉపాధ్యక్షునిగా, ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా,పని చేశారు.ఆనారోగ్యంతో ఉండి కూడా 1996లో సింగరేణి కార్మికుల నిరాహారదీక్షకు సిద్ధపరిచి ఇంటికి వచ్చి 1996 సెప్టెంబర్5 న రాత్రి తుది శ్వాస వదిలినారు.ఆయన మరణించి 29 సంవత్సరాలు గడిచినను సింగరేణి కార్మికుల గుండెల్లో పెన్షన్ ప్రదాత గా నిలిచిన,మహనీయుడు మనుబోతుల కొమరయ్య ను సింగరేణి ఉన్నంతకాలం కార్మిక లోకం ఆయన సేవలు మరువదు.

# అగ్నిమాపక కేంద్రం నూతన భవన ప్రారంభం

### - మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభోత్సవం



జడ్చర్ల సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం)ప్రజల భద్రత కోసం ఆధునిక సదుపాయాలతో కేంద్రం ఏర్పాటుపట్టణ అభివృద్ధిలో మరో ముందడుగుజడ్చర్ల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అగ్నిమాపక కేంద్రం భవనాన్ని ఈరోజు రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్థానిక శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగామంత్రివర్యులు మాట్లాడుతూ...”ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించే అగ్నిమాపక విభాగానికి తగిన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా ఆధునిక పరికరాలు, సిబ్బందిని ఈ కేంద్రంలో ఏర్పాటు చేశాం. జడ్చర్ల పరిసర ప్రాంతాలకు ఈ కొత్త కేంద్రం భద్రతా పరంగా పెద్ద తోడ్పాటు అందిస్తుంది” అని తెలిపారు.ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ...”జడ్చర్ల పట్టణం అభివృద్ధిలో మరో ముందడుగుగా ఈ అగ్నిమాపక కేంద్రం నిలుస్తుంది. పట్టణంలో వేగంగా పెరుగుతున్న జనాభా, వాణిజ్య కార్యకలాపాల దృష్ట్యా ఈ కేంద్రం అవసరం ఉంది. ప్రజలకు అత్యవసర సర్వీసులు అందించడంలో ఇదికీలకంగాఉపయోగపడుతుంది. మా నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులను తీసుకురావడంలో ఎల్లప్పుడూ కృషి చేస్తాను” అని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఐ జి నాగిరెడ్డి , జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి , మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , జిల్లా అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, హెటిరో సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగుండం సెప్టెంబర్ 4, (నిజం న్యూస్) ఇంజనీరింగ్,డగ్రీ కళాశాలలో టాస్క్ కోర్సుల పై అవగాహన కల్పించాలి. 2023-2024 %ం% 2024-2025 పాసైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ,ఉపాధి కల్పన.టాస్క్ కోర్సుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో.. యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టాస్క్, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ,ఇంజనీరింగ్, వివిధ వృత్తి నేర్పిన కోర్సులు పూర్తి చేసిన, వారిలో..ప్రస్తుతం 30 శాతం అభ్యర్థులకే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వీటిని కనీసం 60 నుంచి 65 శాతానికి పెంచడమే లక్ష్యంగా టాస్క్,టీ-హబ్,టీ -వర్క్ వంటి వివిధ సంస్థలు పని చేస్తున్నాయని అన్నారు. టాస్క్,జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో.. 2023-2024 %ం% 2024-2025 విద్య సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు టెలి పెర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కల్పించబడునని,యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్,ఇతర నైపుణ్య శిక్షణ 15 రోజుల పాటు,అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ తర్వాత అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు వివిధ నైపుణ్య కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని, సెప్టెంబర్ 10 లోపు, ఆసక్తి గల యువత తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు శిక్షణ పొందిన అనేక మంది అభ్యర్థులకు 3 నుంచి,7 లక్షల రూపాయల ప్యాకేజీ లతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉపాధి లభించిందని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిగ్రీ తో పాటు సాఫ్ట్ స్కిల్స్, ఇతర శిక్షణ చాలా అవసరమని అన్నారు. ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు అందించే కోర్సులు, నైపుణ్య శిక్షణ గురించి డిగ్రీ,ఇంజనీరింగ్,ఇతర వృత్తిని పుణ్య కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించాలని, కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో.. టాస్క్ ప్రతినిధులు ప్రదీప్ రెడ్డి ప్రోగ్రామ్ మేనేజర్,సుధీర్ మరియు టెలిపర్ఫోన్స్ కంపెనీ ప్రతినిధులు గీతు చక్రబర్తి వైస్ ప్రెసిడెంట్,అతుల్ శర్మ, సీనియర్ డైరెక్టర్,జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతి రావు,మేనేజర్ గంగ ప్రసాద్,కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల,వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ





### - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,

మహబూబాబాద్,సెప్టెంబర్, 04 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ జిల్లాలోని కురవి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉ న్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని పరిసరాలు, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు ,టాయిలెట్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, లను పరిశీలించి ల్యాబ్లో పిల్లలు కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విధానాన్ని (కంప్యూటర్ తరగతులను) ఆయన పరిశీలించారు, ప్రభుత్వం కల్పించిన డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను ఉ పయోగించి విద్యార్థినిల యొక్క ప్రతిభలను వెలికి తీయాలన్నారు, సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు, స్వచ్ఛమైన త్రాగునీరు, నాణ్యమైన వేడి వేడి ఆహారాన్ని అందించాలని, పిల్లలకు వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హాజరు శాతం పెంచాలని, అలాగే ఉపాధ్యాయుల బయోమెట్రిక్ విధానం ద్వారా తరగతి లకు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది సరియైన పద్ధతులను పాటిస్తూ భోజనం సిద్ధం చేసి వడ్డించాలని సూచించారు, నూతనంగా నిర్మించే ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సాధారణ ప్రసవాల వివరాలు, స్టోర్ గది, సిబ్బంది హాజరు పట్టిక లను పరిశీలించారు, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో జరిగే వైద్య కార్యక్రమాలు శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు, ఏఎన్ఎం,ఆశా, అంగన్వాడి, కార్యకర్తలు కలిసి సమిష్టిగా క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ స్త్రీ శిశు సంక్షేమాల శాఖ ల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని సూచించారు,కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, మండల వైద్యాధికారి విరాజిత, తదితరులు ఉన్నారు.

# పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





రామగుండం సెప్టెంబర్ 4, (నిజం న్యూస్) క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,విద్యా శాఖలో ఇటీవల వచ్చిన పదోన్నతుల కారణంగా..ప్రభుత్వ పాఠశాలలో ఉ పాధ్యాయుల కొరత రాకుండా మండల పరిధిలో అవసరమైన చోట అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని,కలెక్టర్ సూచించారు.జిల్లాలో సింగల్ టీచర్ స్కూల్ సంఖ్య తగ్గించాలని అన్నారు.జిల్లాలో అవసరమైన చోట హెల్పర్ ల ఏర్పాటు అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉ పాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించి బోధన విధానం మెరుగయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో.. సబ్జెక్టు వారిగా సిలబస్ డిస్కస్ చేయాలని,పిల్లలు అధికంగా భాగస్వామ్యం అయ్యేలా బోధన ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో.. జడ్పి సీఈఓ నరేందర్,ఎస్ ఓ లు షేక్,మల్లేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గోన్నారు.

# కౌన్సిలర్ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణ కేంద్రంలో జరిగిన జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు %డ% 24 వ వార్డ్ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో మాజీ మంత్రివర్యులు లిడా"సి.లక్ష్మారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి పాల్గొని శాలువలతో సన్మానించి, కేకే కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ కు అభినందనలు తెలియజేసి సన్మానం చేసిన తొర్రూర్ డివిజన్ టీం సభ్యులు

**- గౌరవ డాక్టరేట్ ప్రజా సమస్యలకు పరిష్కార మార్గమే ధ్యేయంగా పనిచేస్తుంది**



తొర్రూర్ సెప్టెంబర్ 04 (నిజం చెప్పుతాం)గురువారం స్థానిక మునిసిపల్ కేంద్రం విశ్రాంతి భవనంలో త్వరలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండపాలలో పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకొని అనంతరం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మరియు ఢిల్లీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పొందిన మంగళ పెల్లి హుస్సేన్ కు స్వాగతం పలికి అభినందనలు సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్ మాట్లాడుతూ ఢిల్లీ యూనివర్సిటీ డాక్టర్ ఎటు పొందడం మహబూబాబాద్ జిల్లాకే గర్వకారణం అని అన్నారు, మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్, మాట్లాడుతూ డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ ఆలోచన విధానము ప్రజలకు సేవ చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, డాక్టర్ రేట్ పొందిన మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రజలకు అధికారులకు వచ్చిన సమస్యలు లోపాలను సరిదిద్దుకుంటూ సామాజిక సేవే ధ్యేయంగా ముందుకెళుతూ గత ఆరు సంవత్సరాల నుంచి సుదీర్ఘంగా నిస్వార్థంగా సేవలకు ఫలితమే ఈ డాక్టర్లు రేట్ అని అన్నారు ఇది గర్వకారణమే కాకుండా బాధ్యతగా తీసుకొని మానవ హక్కులను కాపాడుతామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, గొల్లపెల్లి మహేష్, కమిటీ సభ్యులు వీరస్వామి, రాజు, జాయింట్ సతీష్, నాగరాజు, రాంబాబు, యాకయ్య, రాజు, వెంకటేశు, మల్లేష్, నరసయ్య,తదితరులు పాలొగొన్నారు,

# మూసా మహమ్మద్ గారి ఉచిత విద్యాసేవ - కోట్లలో ఒక్కరికి సాధ్యమయ్యే మహోన్నత దానం





**- (గురుపూజోత్సవం ప్రత్యేకం)**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 3(నిజం న్యూస్)గురువు అనగానే మన కళ్ల ముందుకు వచ్చే ప్రతిరూపం %–% జ్ఞానాన్ని పంచేవారు మాత్రమే కాదు, జీవన మార్గాన్ని చూపించే మహోన్నతులు. అలాంటి గొప్ప గురువులలో మూసా మహమ్మద్ గారు కోట్లలో ఒక్కరని చెప్పడంలో అతిశయోక్తి లేదు.గణితం అనగానే చాలామందికి భయమే. కానీ మూసా మహమ్మద్ గారి బోధనలో గణితం విద్యార్థులకెంతో సులభం, ఆత్మవిశ్వాసం నింపే శాస్త్రంగా మారింది. ఆయన బోధనలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, బి.ఎస్.సి. గణితం (మూడు సంవత్సరాలు), బి.కం. (మొదటి, రెండవ సంవత్సరం ప్రామాణిక గణితం, చివరి సంవత్సరం కొన్ని తరగతులు)తో పాటు స్నాతకోత్తర గణితం కూడా ఉంది. ప్రతి ఆదివారం రెండు సంవత్సరాలపాటు పి.జి. విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా క్లాసులు నిర్వహించడం ఒక విశేషం. ఇప్పటివరకు దాదాపు పదకొండు డిగ్రీ కళాశాలల విద్యార్థులకు గణిత బోధన అందించారు.ఈ బోధన ఫలితాలు అద్భుతమైనవి. బి.కం. విద్యార్థుల్లో 100 మార్కులు సాధించిన వారు ఉండగా, బి.ఎస్.సి. గణితం విభాగంలో మొదటి, రెండవ సంవత్సరాల్లో 100/100 సాధించారు. చివరి సంవత్సరంలో గణితం–4 లో 100/100, గణితం–3 లో 60 నుండి 93 మార్కుల మధ్య విశేష విజయాలు సాధించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విజయాలను చెప్పడానికి మాటలు సరిపోవు.మూసా మహమ్మద్ గారు కేవలం పాఠాలు చెప్పడమే కాదు, పేద విద్యార్థుల విద్యా ప్రయాణంలో అండగా నిలిచారు. అనేకమంది విద్యార్థులకు పరీక్షా రుసుములు చెల్లించడం, బట్టలు అందించడం, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు ఇవ్వడం, బస్ పాస్‌లకు డబ్బులు అందించడం వంటి సహకారం అందించారు. అంతేకాదు, ఓ పేద విద్యార్థి ఇల్లు వర్షంలో కూలిపోయినప్పుడు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. ఇంకో విద్యార్థి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయినప్పుడు వారికి అవసరమైన సామాన్లు అందించి, ఆర్థిక సాయం చేసి తిరిగి నిలబెట్టారు. ఈ సహకారం వలన ఎన్నో పేద విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించి విజయాలు సాధించారు.ఇప్పటి వరకు ఆయన 111 సన్మానాలు అందుకున్నారు. "తాను రిటైర్మెంట్ తరువాత కూడా తన జీవితం మొత్తాన్ని పేద విద్యార్థులకే అంకితం చేస్తాను" అని ఆయన గర్వంగా చెబుతున్నారు. అందుకే చాలామంది ఆయనను టీచర్‌గానీ, లెక్చరర్‌గానీ కాదు %–% ప్రొఫెసర్‌గానే పిలవాలి అని అంటారు.ఎందుకు ఇంత ఉచిత విద్యాసేవ చేస్తున్నారని అడిగితే ఆయన సమాధానం స్పష్టంగా ఉంటుంది %–% "ఇది మన ఊరికీ, మన జిల్లాకీ, మన రాష్ట్రానికీ, చివరికి మన దేశానికీ చేస్తున్న సేవ మాత్రమే. దీనివల్ల నాకొచ్చే సంతోషం వేరే దేనితోనూ పోల్చలేం." అని గర్వంగా చెబుతారు.ఈ రోజుల్లో చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు చేసి కోట్ల సంపాదిస్తున్నా, మూసా మహమ్మద్ గారు వంటి వారు మాత్రం కోట్లలో ఒక్కరే. ఆయన విద్యాసేవ, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన త్యాగం చిరస్మరణీయమైనది. ఒక మాటలో చెప్పాలంటే %–% మూసా మహమ్మద్ గారు విద్యార్థుల జీవితాలను నిలబెట్టారు. ఇది అతిశయోక్తి కాదు, వాస్తవం.ఈ గురుపూజోత్సవం సందర్భంగా విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మూసా మహమ్మద్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, వందనాలు.

# అన్ని వృత్తులలోకెల్లా పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

**- గాదె అనిత దేవి మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 04 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనిత దేవి,సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం రాంచంద్రు గార్లు హాజరై సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి అనితాదేవి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్ల పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి అని అటువంటి ఉపాధ్యాయ వృత్తి నుండి అత్యున్నత మైనటువంటి రాష్ట్రపతి వరకు ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను విద్యార్థులందరు ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం.సునీల్ కుమార్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్ కుమార్,కవిత,ఆదిలక్ష్మి,సారిక,యాకయ్య విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- కనీస వేతనాలు అమలు చేయాలి.**
**- సిఐటియు నాయకుల పిలుపు.**




మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,04 (నిజాం న్యూస్ )మానుకోట ప్రైవేట్ స్కూల్లో పనిచేసే బస్సు డ్రైవర్ల సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని అందుకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్లు కోరారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో పి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని సిఐటియు అనేక సంవత్సరాలు నుంచి పోరాడుతుందని దాని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ లో పనిచేసే బస్సు డ్రైవర్లకు జీవో నెంబర్ 25 ప్రకారం కనీస వేతనాలు, ఆరోగ్య భీమా, పిఎఫ్, ఈఎస్ఐ, డ్రెస్సులు, ఐడెంటిటీ కార్డు లు ఇవ్వాలని వారు కోరారు. ఈ సమస్యల సాధన కోసం డ్రైవర్ అంతా ఐక్యంగా పోరాడాలని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి, పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న, చంద్రశేఖర్, బస్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య, కోశాధికారి వంశీ, శ్రీను, లింగరాజు, మల్లేష్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బతకాలంటే..యూరియా కావాలంటూ..బయ్యారం రోడ్డుపై రైతుల రాస్తారోకో...





**-భారీగా స్తంభించిన ట్రాఫిక్.**

బయ్యారం:సెప్టెంబర్. 04.(నిజం చెపుతాం)మండలంలోని రైతులకు యూరియా సరఫరా కాకపోవడంతో గురువారం సొసైటీ ఎదురుగా ఉన్న ఇల్లందు -మహబుబాబాద్ ప్రధాన రోడ్డుపై రైతులు, మహిళలు పెద్ద ఎత్తున రోడ్డుకు అడ్డంగా పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు.రైతు బతకాలంటే యూరియా కావాలంటూ మొక్కజొన్న బతకాలంటే...యూరియా కావాలంటూ..పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.రాస్తారోకో ను విరమింపచేసేందుకు ఎస్సై తిరుపతి రైతులకు ఎంత నచ్చచేప్పినప్పటికీ రెండు గంటలపాటు హైవే రోడ్డుపైనే రైతులు నిరసన వ్యక్తం చేయడంతో, రోడ్డుపై అటు ఇటు వైపుగా వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడి ట్రాఫిక్ కిలోమీటర్లు మేర స్తంభించింది. యూరియాను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని,తమ పంటలను కాపాడాలని ఎస్సైని రైతులు వేడుకున్నారు.ఎస్సై మాట్లాడుతూ రైతులకు యూరియా వచ్చే విధంగా కృషి చేస్తానని ధర్నా విరమింప చేయమని,పలుమార్లు నిరసనలో పాల్గొన్న రైతులను కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో బయ్యారం, ఇర్సులాపురం,వెంకట్రాంపురం,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,సెప్టెంబర్, 04 (నిజాం న్యూస్ )గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్,మధుసూదన రాజు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ లతో కలిసి జిల్లాకు కేటాయించిన గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, నిర్వహించారు, జిల్లాలోని (180) క్లస్టర్లకు గాను జిల్లాకు (163) మంది గ్రామ పరిపాలన అధికారులను కేటాయించడం జరిగిందని, అందులో స్థానిక అభ్యర్థులు (151) కాగా ఇతర జిల్లా నుండి (12 ) మందినీ కేటాయించారని, వారికి పూర్తి అవగాహన కల్పించి ప్రభుత్వ సూచనలు,నిబంధనల మేరకు ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు పరిశీలించి, వారి నుండి ఆప్షన్స్ ఫారాలను స్వీకరించడం జరిగిందన్నారు,వీరికి రేపు అనగా (సెప్టెంబర్ 5, శుక్రవారం) ముఖ్యమంత్రి గారి చేతుల ద్వారా ఉత్తర్వుల ఆర్డరు అందజేయడం జరుగుతుందని, అందుకుగాను జిల్లా అభ్యర్థుల కోసం ఉదయం 6 గంటలకు కలెక్టర్ కార్యాలయ నుండి మూడు ప్రత్యేక బస్సుల ద్వారా అభ్యర్థులను తరలించడం జరుగుతుందని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, తెలిపారు,ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవ రెడ్డి, సిబ్బంది సునీల్ కుమార్, ఖయ్యూం, గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులు పాల్గొన్నారు.

# డీజే సౌండ్ సిస్టమ్ నిర్వాహకుల బైండోవర్

**- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**



మహబూబాబాద్,క్రైమ్ రిపోర్టర్,సెప్టెంబర్,04 (నిజం న్యూస్)మహబూబాబాద్ టౌన్ పరిధి: గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ డీఎస్పీ శ్రీ తిరుపతి రావు సూచనల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలోని డీజే సౌండ్స్ నిర్వహిస్తున్న నిర్వాహకులందరినీ గురువారం పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారందరితో పట్టణ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి గారు సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించబడిన డిజె సౌండ్ సిస్టంని ఎట్టి పరిస్థితులలోను నిమజ్జన ఊరేగింపులో పెట్టరాదని ఒకవేళ పెట్టినచో కఠిన చర్యలు ఉంటాయని కౌన్సిలింగ్ చేసి మహబూబాబాద్ మండల ఎమ్మార్వో గారి ముందు బైండోవర్ చేసినట్లు తెలియపరచారు మరియు మరో కేసులో అనుమానుతునిగా ఉన్న భూక్య సైదులు, %యా/శీ% హుస్సేన్, 20 సం,, నివాసం రంగాపురం, కేసముద్రం మం,, ల అనే యువకున్ని సైతం మండల ఎమ్మార్వో గారి ముందు బైండోవర్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేంద్ర రెడ్డి తెలియపరిచినారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

తొర్రూరు సెప్టెంబర్ 04(నిజం చెప్పుతాం) పేద విద్యార్థులకు అండగా నిలిచి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, తొర్రూరు మాజీ సర్పంచ్, నాన్న, పెదనాన్న పౌండేషన్ చైర్మన్ డాక్టర్ ధరావత్ రాజేష్ నాయక్ లు అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అమర్ సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో నాన్న, పెదనాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిలు కృషి చేస్తున్నారని అన్నారు

## అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**- బత్తుల విప్లవ కుమార్ గౌడ్-వాణి దంపతుల ఆధ్వర్యంలో**





చౌటుప్పల్,సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డులో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గణనాదునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్-వాణి దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చెరుకు అశోక్,తోర్పునూరి మల్లేశం,వర్కాల కుమార్,కళ్లెం నాగరాజు,వర్కాల జయరాం,చెవగోని వెంకటేశం,తోర్పునూరి రవి గౌడ్,ఉష్కాగుల వెంకటేశం, తోర్పునూరి లింగస్వామి ఉష్కాగుల శ్రీశైలం,చెరుకు శీను,రాము,సందగళ్ళ నాగరాజు,తోర్పునూరి సాయి,సందీప్ చారి,తోర్పునూరి జంగయ్య,చెవగోని గణేష్,మోగుదాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కాంటీన్ ప్రారంభం...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 4 :-
పోలీసు సిబ్బందికి కావలసిన అన్ని రకాల గృహోపయోగ వస్తువులు అందుబాటు ధరలలో లభించే కొత్త సబ్సిడరీ కాంటీన్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.షాన్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ప్రారంభించారు.ఎయిర్ కండిషనర్లు, ఫ్రిజ్లు, మిక్సీలు, గ్రైండర్లు, ఫ్యాన్లు, ఇతర హోమ్ అప్లయన్సులు మరియు యూనీఫార్మ్ అవసరమైనవి అతి సరసమైన ధరలకే లభ్యమవుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.పోలీసు సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక హంగులతో ముస్తాబైన కాంటీన్ ఏర్పాటు చేశామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్,కాకినాడ ఎస్డిపిఓ ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్,ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు,కాకినాడ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కె.వి. సత్యనారాయణ,ఏఆర్ డిఎస్పి వి. శ్రీహరిరావు సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి,వాటిని పెంచి పోషించే బాధ్యత తీసుకోవాలి





**- చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి**

చౌటుప్పల్,సెప్టెంబర్4(నిజం చెపుతాం)చౌటుప్పల్ మున్సిపాలిటీలో100రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 20వ వార్డు బంగారుగడ్డ ప్రైమరీ స్కూల్ ఆవరణలో సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి లు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వృక్షో రక్షతి రక్షితహ.. వృక్షాన్ని మనము రక్షిస్తే.. వృక్షాలు మనల్ని కాపాడతాయన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు.విద్యార్థులలో ప్లాస్టిక్ నిషేధం గురించి వారిలో ఉన్న అవగాహనని గుర్తించారు. కరువు కాలం సంభవిస్తుందంటే వృక్షాలను పెంచకపోవడం వలన కరువు అనేది ఏర్పడుతుందన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు.నాటడమే కాకుండా పెంచి పెద్ద చేసే బాధ్యత తీసుకోవాలని గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయములో వార్డు ఆఫీసర్లకు బిల్ కలెక్టర్లకు ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో సిడిఎంఏ జేడీ నారాయణ రావు మాట్లాడుతూ.. ప్రాపర్టీ టాక్స్ ట్రేడ్ లైసెన్స్,వాటర్ టాక్స్ ల గురించి సంబంధించిన అధికారులు,ఆర్ పి లతో సమావేశంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య,శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,ఈఈ రేణు కుమార్,జవాన్ నరసింహ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంజి మారయ్య,మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాచీన వస్తువుల పేరుతో మోసం

**- ఐదుగురు నిందితుల అరెస్టు**
**- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి**
**- జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వెల్లడి**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 4:- ప్రాచీన, విలువైన, అరుదైన పురాతన వస్తువులు లేదా నాణేలు ఉన్నాయని వాటిని వాటి విలువ బయట మార్కెట్లలో కోట్ల రూపాయలలో ఉంటాయని ప్రజలను నమ్మిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను కాకినాడ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అంతేగాక తమకు అమృత ట్రస్ట్ అనే అనాధ శరణాలయం ఉందని ఆ ట్రస్టుకు పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ఆ వచ్చిన డబ్బులను పేద విద్యార్థులకు, వృద్ధులకు, రోగులకు, అనాధలకు ఆన్లైన్ ఖాతాను ప్రారంభింప చేయించి వాటిలో కొంత సొమ్మును ప్రజలకు ఇస్తామని నమ్మించి మోసం చేస్తున్న ఈ ముఠాను గురువారం కాకినాడలోని గాంధీనగర్ పార్కు వద్ద అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ తెలిపారు. కాకినాడ సూర్యనారాయణ పురానికి చెందిన షేక్ సర్దార్ ఏ గుణఏ గుణ గుణశేఖర్ ఏ మహేశ్వర్ రెడ్డి, విశాఖకు చెందిన దువ్వు రాజశేఖర్, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంనకు చెందిన జమ్ము లక్ష్మీ దుర్గ, తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరం గ్రామానికి కండవల్లి శ్రీను, కాకినాడ రామారావు పేటకు చెందిన పడాల వెంకటరమణలు ఈ మోసాలకు పాల్పడుతున్నారని వీరి నుంచి ఆరు నకిలీ ప్రాచీన నాణెలు, ఒక నకిలి ప్రాచీన ప్లేటు, నాలుగు నకిలీ ధృవపత్రాలు, రెండు నకిలీ రబ్బర్ స్టాంప్లను స్వాధీనం చేసుకున్నట్లు గురువారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రాచీన, విలువైన, అరుదైన వస్తువులు తమ వద్ద ఉన్నాయని వాటిని బహిరంగ మార్కెట్లలో అమ్మితే కోట్లలో డబ్బులు వస్తాయని ప్రజలు నమ్మించి మోసం చేస్తూ డబ్బులు కాజేస్తారన్నారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, కాకినాడ ఎస్బి డిఎస్పి కెవి సత్యనారాయణ, కాకినాడ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ, కాకినాడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు శంకర్**

సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్04,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సెప్టెంబర్ 07,వ తారీకు,ఆదివారం నాడు ఉచిత మైగా వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే తల్లి అయినటువంటి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు శంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాల వలన ఎంతోమంది పేద ప్రజలకు కంటి సమస్యలు తొలగుతున్నాయని,అవసరమైన వారికి కళ్ళ అద్దాలు,కంటి ఆపరేషన్లు చేయించి నియోజకవర్గం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని ఈ సందర్భంగా శంకర్ ఆయనకు నియోజకవర్గ ప్రజల నుండి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు 2025 - 26 కి యువ రాజారెడ్డి ఎంపిక






నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 04 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి కి సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ గురువులను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు పాఠశాలలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతూ క్రమశిక్షణయుతంగా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ ఉత్తమ సేవకు ఆయనకు పాఠశాల విద్యాశాఖ ద్వారా ఈ అవార్డు వరించిందని తెలిపారు,రాజమండ్రిలో ఆనం కళా కేంద్రం నందు సెప్టెంబర్ 5న ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అవార్డుకి ఎంపికైన ద్వారంపూడి యువ రాజారెడ్డిని పలువురు అభినందించారు

## నగర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన





**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు.**

కాకినాడ, సెప్టెంబర్ 4 (నిజం ప్రతినిధి):నగర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను నేడు కూటమి ప్రభుత్వం కొత్త రోడ్లను వేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.దుమ్ముల పేట నుండి కుంభాభిషేకం వరకు నిర్మిస్తున్న రోడ్లను గురువారం శాసనసభ్యులు కొండబాబు నగరపాలక సంస్థ మరియు కే ఎస్ పి ఎల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం మరియు కాకినాడ బీచ్ కు వెళ్లే ప్రధాని రహదారి పెద్ద పెద్ద గొంతులు ఏర్పడి రోడ్డు పాడై ప్రమాదాలు జరిగిన గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రమణయ్యపేట నుండి పాత పోర్టు పోలీస్ స్టేషన్ వరకు 100 అడుగుల రోడ్డు నిర్మిస్తే గత వైసిపి ప్రభుత్వం అర కిలోమీటర్ రోడ్డు వెయ్యలేకపోగా డంపింగ్ యార్డ్ చెత్తతో రోడ్డుపై అడ్డుగా వేసి ప్రజలు రాకపోకలు సాగించలేని విధంగా తయారు చేశారని, దుమ్ములపేట నుండి కుంభాభిషేకం రహదారి గుండా నిత్యం వేల వాహనాలు పోర్టుకు మరియు ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం సాగిస్తుంటాయని, నేడు కూటమి ప్రభుత్వం ఈ ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చి నూతన రోడ్డు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కే ఎస్ పి ఎల్ ప్రతినిధులు జాకబ్, కోస్ట్ గార్డ్ అధికారులు మరియు స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అల్లం రాజు, మూగు రాజు, ఎరుపిల్లి రాము, చొడుపిల్లి సతీష్, ఎలిపే శ్రీనివాస్, మోస పేతురు, అర్జల్ల దాసు, చీకట్ల ఆనంద్, మోస అబ్బాయి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడరీ పోలీస్ క్యాంటిన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్..



కాకినాడ, సెప్టెంబర్ 4 (నిజం ప్రతినిధి): పోలీస్ కుటుంబాల సంక్షేమం నిమిత్తం ఏర్పాటు చేసిన సబ్సీడరి పోలీస్ క్యాంటిను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు. గురువారం కాకినాడ ఏఆర్ పోలీస్ గ్రౌండ్ లో ఆధునికరించిన సబ్సీడరి పోలీస్ క్యాంటిను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ గరికిపాటి బిందు మాధవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. క్యాంటిన్ లో ఉన్న నిత్యవసర సరుకుల స్టాక్ వివరాలు, ధరలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించి పోలీసు అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ.. పోలీస్ కుటుంబాల సంక్షేమ నిమిత్తం ఏఆర్ పోలీస్ గ్రౌండ్లో ఆధునికరించిన సబ్సీడరీ పోలీస్ క్యాంటిన్ తిరిగి పునరుద్ధించడం జరిగిందన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ క్యాంటీన్ లో అన్ని రకాల నిత్యవసర వస్తువులు, గృహ అవసరాలకు వినియోగించి ఎలక్ట్రానిక్ పరికరాలు తక్కువ ధరకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ క్యాంటిన్ ద్వారా సివిల్, ఏఆర్ పోలీస్ కుటుంబాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి, ఎస్పీ కార్యాలయం ఏవో ఎంవీవీఎస్ఎన్. మూర్తి, ఆర్ఐ, ఏఆర్ వెల్ఫేర్ అధికారులు వెంకటరావు, నరసింహ మూర్తి, ఏఆర్ ఎస్ఐ పీవీఆర్.ప్రసాద్ ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం




**- ఎమ్మెల్యే**

జడ్చర్ల సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం)జడ్చర్ల రహదారులు వెలుగులతో కాంతులీనేలా చర్యలు రైల్వే గేట్ వద్ద హైమాస్ సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిజడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ సెంట్రల్ లైటింగ్ ను నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రహదారులు వెలుగులతో కాంతులీనేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పాల్వంచ డిగ్రీ కళాశాల బోటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి రమేష్ కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డు..

**- అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేష్ ను అభినందించిన అధ్యాపక బృందం**




భద్రాచలం సెప్టెంబర్ 4(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న బోటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి రమేష్ కు స్టేట్ లెవెల్ లో జాతీయ ఉత్తమ అధ్యాపకుడు అవార్డు వరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మాట్లాడుతూ. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని టీచర్స్ డే రోజున మా కళాశాలకు బెస్ట్ టీచర్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని గత సంవత్సరం కూడా కళాశాలలోని ఇద్దరు అధ్యాపకులకు బెస్ట్ టీచర్ అవార్డు రావడం జరిగిందని కళాశాలలో ఉన్నటువంటి అధ్యాపకులు ఎంతో నైపుణ్యం, వృత్తిపట్ల నిబద్ధతతో పాటుగా కళాశాలలో వారు విద్యార్థులకు బోధించే విధానము వారి యొక్క స్టేట్ లెవల్ ప్రాజెక్ట్స్ రీసెర్చ్ పబ్లికేషన్స్ మరియు వారు విద్యార్థులు యొక్క రిజల్ట్ మరియు సమాజంలో వారు చేసేటువంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డువరించిందని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక అధ్యాపకేత్ర బంధం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి డాక్టర్ టి అరుణకుమారి డాక్టర్ కొండలరావు డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ శెట్టి స్వరూపారాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు పొట్ల పువ్వ శ్రీనివాస్ డాక్టర్ శ్రీదేవి బాబ్జి ఖాన్ దీపిక హారిక రమేష్ శ్రీను ధర్మారావు కరిమ రమేష్ హారిక మరియు శివ రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సారపాక గ్రామపంచాయతీ లోని బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఐటిడిఏ పిఓ,కి వినతి పత్రం



భద్రాచలం సెప్టెంబర్ 4(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామభద్ర ఐటిఐ నుండి గాంధీనగర్ కాలనీ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం గురువారం ఐటిడిఏ పిఓ,ని కలిసి వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది విషయం సారపాక గ్రామపంచాయతీ పారిశ్రామిక ప్రాంతంగా దినదిన అభివృద్ధి చెందుతుంది అంతే వేగంగా సారపాక లోని పాపులేషన్ కూడా పెరుగుతుంది అదే స్థాయిలో వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది ఈ నేపథ్యంలో ఎన్హెచ్ రోడ్డు 30 పై ఒత్తిడి వలన రద్దీ ఎక్కువైంది సారపాక ఎన్హెచ్ పై అనేక వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి పై సమస్యలను అధిగమించేందుకు సారపాక రామభద్ర ఐటీ నుండి గాంధీనగర్ దుర్గమ్మ గుడి వరకు 30 అడుగుల వెడల్పు బీటీ రోడ్డు నిర్మిస్తే బసప్ప క్యాంపు,గాంధీనగర్, రాజీవనగర్, భాస్కర్ నగర్, విజయనగర్, గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.సారపాక వచ్చే పాఠశాల విద్యార్థులకు వ్యవసాయదారులకు వ్యవసాయ కూలీలకు అన్ని వర్గాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందిసారపాక రావాలంటే పేద ప్రజలు 50 రూపాయలు చార్జీల కోసం ఖర్చు కోసం చేయవలసి వస్తుంది ఈ రోడ్డు నిర్మిస్తే సారపాక సెంటర్ చాలా దగ్గరవుతుంది.ఒక కిలోమీటర్లు దూరం మాత్రమే ఈ దారి గతంలో ఎన్నో సంవత్సరాలుగా బండ్ల దారిగా ప్రజలు ఉపయోగించుకున్నారు దయానులైన తమరు దయతో విషయాన్ని త్వరగా పరిశీలించి సారపాక లోని రామభద్ర ఐటీ నుండి గాంధీనగర్ శ్రీ కనకదుర్గ దేవి గుడి వరకు బిటి రోడ్డు నిర్మించి గిరిజనుల మైన మాకు అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం చేయగలరు ఈ సౌకర్యం కల్పించగలరని ప్రార్థన గ్రామ ప్రజల తరపున కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,బిజ్జం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చుక్కపల్లి బాలాజీ బిజెపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బాణోత్ వెంకటేష్ మండల నాయకులుకారం సాయికిరణ్ మండల యువమోర్చా నాయకులు ఆంగోత్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధుల నిమజ్జనం ..






చర్ల చల్ల సెప్టెంబర్ 4(నిజం చెపుతాం) మండలములోని లింగాపురం పూజారి గూడెం గ్రామాల నుండిఎనిమిది రోజులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి 9వ రోజు మేళతాళాల నృత్యాల నడుమ ఊరేగింపుగా బయలుదేరారు. స్వామివారికి భక్తులు పలహారాలు కానుకలు అందజేశారు.

**పున్నం రామకృష్ణ నేతృత్వంలో లింగాపురం పాడు వినాయక నిమజ్జనం...**

పున్నం రామకృష్ణ నేతృత్వంలో లింగాపురం పాడు విఘ్నేశ్వర కమిటీ ఊరేగింపు కార్యక్రమం హట్టహసంగా సాగింది...ఊరేగింపు కు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు..అనంతరం తేగడ లోని తాలిపేరు నది లో గణనాథుడిని నిమజ్జనం చేపట్టారు.గణేష్ నిమజ్జనంలో ఎటువంటి అవాతంర సంఘటనలు జరగకుండాసిఐ రాజు వర్మ నేతృత్వంలో ఎసైలు నర్సిరెడ్డి, కేశవులు పోలీస్ బంధోబస్తు ఏర్పాటు చేశారు.తేగడ తాలిపేరు వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి హర్షిని విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు...

# వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం సెప్టెంబర్ 4(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం మండలంలో రాజుపేట కాలనీ, ఐ టి డి ఎ రోడ్, ఆదర్శనగర్ కాలనీ సాయిబాబా టెంపుల్ ఏరియాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




నేరడిగొండ సెప్టెంబర్ 04(నిజం చెపుతాం ) నేరడిగొండ మండలం వడూర్ గ్రామం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం రిజర్వేషన్ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వడూర్ బిసి నాయకులు హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీసుకున్న ఈ చర్య పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాయుడి రవి, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, పాల శంకర్, దరందాస్ మహేందర్, కొప్పుల ఉషన్న, గంగారెడ్డి, బోలశెట్టి రాములు, సాంగు భోజన్న,పాల వెంకటరమణ,గుడ్ల పెద్ద బాపు,కొప్పుల భోజన్న,ప్రవీణ్ వడూర్ బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

**- ఐటీడీఏ, పిఓ రాహుల్**




భద్రాచలం సెప్టెంబర్ 4(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:శ్రీఅభయాంజనేయ స్వామి పార్క్ నందు, గ్రీన్ భద్రాద్రి మరియు సెయింట్ ఫాల్స్ లూథరన్ స్కూల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటటానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, భద్రాచలంఐటీడీఏ,పిఓ.బి.రాహుల్ ఐఏఎస్.మొక్కలు నాటిన తర్వాత మాట్లాడుతూ.ఈరోజుల్లో పర్యావరణం కలుషితం కావటానికి,వాతావరణ అసమతుల్యత ఏర్పడటానికి అడవులు అంతరించిపోవటమే ప్రధాన కారణమని, మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణాన్ని పరిరక్షించిన వారిమౌతామని, ఇందుకు ప్రభుత్వ బాధ్యతతో పాటు, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు తప్పనిసరి అని,గ్రీన్ భద్రాద్రి వారు పదమూడు సంవత్సరాలుగా, నిరంతరంగా మొక్కలు నాటడమే కాదు, వాటిని సంరక్షిస్తూ,వాటికి కావలసిన ఎరువులు వేస్తూ మొక్కలను పెంచి పచ్చదనాన్ని పరిరక్షిస్తున్నారని, గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని కొనియాడారు.మాయొక్కపూర్తి సహకారం గ్రీన్ భద్రాద్రి వారికి ఉంటుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ భద్రాద్రి పట్టణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, అది తమదే కాదు ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు.కోఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, కోశాధికారి పూసం రవికుమారి, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, గౌరవ సలహాదారు సెయింట్ ఫాల్స్ లూథరన్ స్కూల్ అధినేత అబ్రహాం,ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప,బోణాల నాగ సూర్యనారాయణ,కామిశెట్టి కృష్ణార్జునరావు,తిప్పన సిద్దులు మాస్టారు,గంగాధర వీరయ్య, చారుగుళ్ళ వెంకట నాగభూషణం, లయన్స్ క్లబ్ జటాయువు అధ్యక్షులు నక్కా వెంకన్న, వీధుల రాంబాబు, కురిచేటి శ్రీనివాస్, రామరాజు, రామలక్ష్మి, సెయింట్ ఫాల్స్ స్కూల్ ఉపాధ్యాయులు వీరబాబు, సులేమాన్,ప్రవీణ్, ఉపేంద్ర,రజనీ, జ్యోత్స్న, నవీన మరియు 200 మంది స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం



నేరడిగొండ సెప్టెంబర్ 04,(నిజం చెబుతాం) నేరడిగొండ మండలంలోని బుర్కపల్లి గ్రామానికి బీటీ రోడ్డు కోసం 1.10 కోట్లు. బుర్కా పల్లి గ్రామానికి 57 లక్షలు మంజూరు చేయించినందుకు గౌరవ బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ చిత్రపటానికి గ్రామస్తులంతా కలిసి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా తమను ఎవరూ పట్టించుకోలేదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆనాడు మాటిచ్చి నేడు బీటీ రోడ్డును మంజూరు చేయించారని అన్నారు. ఈ సందర్భంగా వారికి గ్రామ పురుషులు,మహిళలు, యువతీ యువకులు, వృద్ధులు, గ్రామస్తులంతా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఇచ్చోడ సెప్టెంబర్ 04,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని కామాగిరి గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని, సీహెచ్ఓ బ్రహ్మానందం రెడ్డి గురువారం మాట్లాడుతూ వేడి చేసి చల్లార్చిన నీళ్ళు తాగాలనీ , అదేవిధంగా వంట గదులను సామాగ్రి లు పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద్ రెడ్డి సిహెచ్ఓ రాజ్ కిరణ్ రెడ్డి రాథోడ్, సుభాష్ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎం ఉపాధ్యాయులు, ఆశా,కర్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాధికా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ - జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో రాధికా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి జోనల్ సాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.సీనియర్ బాయ్స్ కబడ్డీ విభాగంలో హర్షత్, గౌతమ్, సీనియర్ గర్ల్స్ కబడ్డీ విభాగంలో సుష్మా స్వరాజ్, ఉదయశ్రీ, జూనియర్ కబడ్డీ విభాగంలో సనై, శ్రీ వర్ష, జానకిరామ్, సీనియర్ షాట్‌పుట్ విభాగంలో అఖిల్ సాయి, జూనియర్ విభాగంలో సంపత్ కుమార్, జూనియర్ కోకో బాలుర విభాగంలో అఖిలేష్, యశ్వంత్, గర్ల్స్ విభాగంలో వేదశ్రీ, సీనియర్ కోకో గర్ల్స్ విభాగంలో దేవస్మితలు ఎంపికయ్యారు. ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం చైర్మన్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు జై సింహ రెడ్డి, సంపత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరేష్, కోఆర్డినేటర్లు ఉష, కీర్తి, పి.ఇ.టి నరేందర్, ఉపాధ్యాయినీ చంద్రకళతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా అభినందించారు.

# సోయా పంటలను పరిశీలించిన అధికారులు

ఇచ్చోడ సెప్టెంబర్ 04,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని బోరిగామ గ్రామానికి చెందిన రైతు రవి పండించిన సోయపంటకు కత, పూత రాకపోవడంతో గురువారం ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సమస్యను అగ్రికల్చర్ అధికారి ఆఫీసర్ దృష్టికి తీసుకురాగా, శాస్త్రవేత్తలు రాజశేఖర్, మోహన్ బాబు, రాజేందర్ సోయాబీన్ పంటలను పరిశీలించారు. ఆకులను డీఎన్ఏ పరీక్షలో కో కోసం పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షలో విత్తనాల లోపం ఉన్నట్లయితే. ఈ విత్తనాలను విక్రయించిన డీలర్ కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. పంట నష్టం పొందిన రైతులకు ప్రభుత్వమే నష్టపరియం చెల్లించాలని, నష్టపోయిన రైతు వాపోతున్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ సెప్టెంబర్ 04,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని కామగిరి గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని, సీహెచ్ఓ బ్రహ్మానందం రెడ్డి గురువారం మాట్లాడుతూ వేడి చేసి చల్లార్చిన నీళ్ళు



తాగాలనీ , అదేవిధంగా వంట గదులను సామాగ్రి లు పరిశీలించారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద్ రెడ్డి సిహెచ్ఓ రాజ్ కిరణ్ రెడ్డి రాథోడ్, సుభాష్ హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎం ఉపాధ్యాయులు, ఆశా,కర్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

తలమడుగు సెప్టెంబర్ 04( నిజం చెపుతాం ప్రతినిధి ): గ్రామల స్వచ్ఛతకు అహర్నిశలు శ్రామిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల సేవలు మరువలేనివి అని బిఆరస యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి అన్నారు గురువారం సుంకిడి గ్రామ పంచాయతీ చెందిన పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ పంపిణీ చేశారు అనంతరం సుంకిడి లింగి గ్రామల గణేష్ మండపం నిర్వాహకుల ఆహ్వానం మేరకు వెళ్లి విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పలు మండపల నిర్వహకులు అభిరామ్ రెడ్డి నీ శాలువా తో సత్కరించారు ప్రజలందరూ సుఖ శాంతులతో పాడి పంటలతో ఆనందం గా ఉండాలని వేడుకున్నారు వీరి వెంట



బిఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి మగ్గిడి ప్రకాష్ మేకల వెంకన్న మెట్టు భీమన్న జాదవ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ టీచర్లకు సన్మానం...

తలమడుగు సెప్టెంబర్ 04( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ కజ్జర్ల ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కొమ్ము జ్యోతి దేవాపూర్ స్కూల్ ఉపాధ్యాయులు సురేష్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా విద్యా శాఖ అధికారి ఖుష్బూ గుప్త చేతుల మీదుగా అందుకున్నారు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం జడ్పీ సమావేశ మందిర్ లో స్థాయి ఉపాధ్యాయ పురస్కార సభ నిర్వహించారు ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే పురస్కారాల ప్రదానోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి మెరిట్ సర్టిఫికెట్ మెడల్ అందజేశారు



అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు గ్రామస్తులు పలువురు అభినందించారు.

# శబరిమాత ఆశ్రమానికి భూమి...

తలమడుగు సెప్టెంబర్ 04( నిజం చెపుతాం ప్రతినిధి ): దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తెలిపారు గురువారం తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో నూతనంగా నిర్మించే శబరిమాత ఆశ్రమానికి గ్రామస్తులు భక్తులు నాయకులతో కలిసి భూమి పూజ చేశారు గత 40 సంవత్సరాల క్రితం కట్టిన ఆశ్రమం స్థితిల వ్యవస్థలో ఉండడంతో 10 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులతో నూతన భవనాన్ని ఆరు నెల లోపే నిర్మించి భక్తులకు అందజేస్తామని తెలిపారు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి బొల్లారపు బాబన్న ను గ్రామస్తులు శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొల్లారపు బాబన్న మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్ గ్రామ పెద్దలు మోతి రాజమల్లు గోనెల గంగన్న గోక సంజీవరెడ్డి గోక దేవారెడ్డి మోతి శ్రీనివాస్ గోక వెంకట్



రెడ్డి లోక ప్రవీణ్ రెడ్డి గాజుల సాంబశివ నిట్టెడి అశోక్ తలకొక్కుల గంగారెడ్డి బొలాజీ దివాకర్ ఇస్తారి భూమన్న శబరి మాత భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరగాలి..

– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం భైంసా పట్టణంలో జరిగే వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరగాలని ఆకాంక్షించారు. గడ్డెన్న వాగు పరిసరాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, భైంసా సబ్ కలెక్టర్లను సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు మండపాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి సన్మానించారు. అనంతరం



తానూరు మండలం బోసి గ్రామంలోని వరసిద్ది వినాయక ఆలయంలో జిల్లా కలెక్టర్, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి వినాయకుని చిత్రపటాలను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం..

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04( నిజం చెపుతాం)భారతదేశంలో సర్వేపల్లిహో రాధాకృష్ణన్‌హో జన్మదినాన్ని పురస్కరించుకొనిహోప్రతి సంవత్సరముహోసెప్టెంబర్ 5వ తేదీహోఉపాధ్యాయ దినోత్సవంహోసందర్భంగాహోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లోహో సర్వేపల్లి రాధాకృష్ణ పటానికిహో పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులుహో భారతి మాట్లాడుతూమన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము.హోతెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందముహో విజయహో మధుసూదన్ రావు భాను ప్రకాష్‌హోహోహోమంగళహోజ శ్రీదేవి పి శిరీషహోనిర్మలహోశిరీష లక్ష్మణ్ ప్రతాప్ రఘురాం రెడ్డి హోమరియు వెంకటేష్‌హోన్నారు.



# నిర్మల్ పట్టణంలోని వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రోజున దర్శించుకున్నారు. గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ మండప నిర్వాహకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ పట్టణంలో వినాయక శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. అనంతరం సమీపంలో గల రాధాకృష్ణ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తాసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే





- హర్షం వ్యక్తం చేసిన కాలేజీ విద్యార్థినిలు
- బిఎస్సి నర్సింగ్ కాలేజీ కేటాయించడంతో జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రిన్సిపాల్ జ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణజీ చుంచుపల్లి సెప్టెంబర్ 4( నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీలో గురువారం బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. 2022 సంవత్సరం నవంబర్ మాసంలో ప్రారంభించబడినది బీఎస్సీ నర్సింగ్ కోర్స్ నాలుగు సంవత్సరాలు చదవవలసి ఉంటుందని ఒక్క బ్యాచ్ నందు 60 మంది విద్యార్థులు ఉంటారని ఈ కాలేజీ నందు 180 మంది విద్యార్థినిలు చదువుతున్నారు ఇంటర్మీడియట్ బైపిసి పాసై ఎంసెట్ క్వాలిఫై అయినా విద్యార్థినిలు బి .ఎస్సీ నర్సింగ్ కోర్స్ చదువుటకు అర్హులు .కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ వారి ద్వారా ఆన్లైన్ విధానంలో విద్యార్థినిలను ఎంపిక చేయబడతారని ప్రస్తుతం నర్సింగ్ కాలేజ్ నందు 25 మంది ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ 4 నలుగురు గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఆఫీస్ స్టాఫ్ 17 గవర్నమెంట్ అధ్యాపకులు పనిచేయుచున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ రామ టాకీస్ రోడ్ లో అద్దె భవనంలో కొనసాగింది అక్కడనుండి ఇప్పుడు చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించబడిన జిటిబి కాలేజ్ లో నర్సింగ్ కాలేజ్ ని రామసహాయం రఘురామరెడ్డి ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో కలెక్టర్ %ం% డిస్టిక్ మెజిస్ట్రేట్ జితేష్ వి పాటిల్ భవనాన్ని కళాశాలకు కేటాయించారు.ఎమ్మెల్యే ఎంపీ లు కలిసి భవనాన్ని ప్రారంభించారు. భవనాన్ని కేటాయించటం పట్ల ప్రిన్సిపల్ జ్యోతి అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇంకా మెరుగైన వసతుల కల్పిస్తామని అతిథులు తెలియజేశారు. బైపాస్ రోడ్డులో ఉన్న బెల్టు షాపులు అన్నిటిని వెంటనే చర్యలు చేపట్టి మూసివేయాల్సిందిగా సిఐ నీ ఆదేశించిన ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి.విద్యార్థులు ఉన్నతమైన స్థితికి ఎదగాలని వారి రక్షణ కూడా మన బాధ్యత అని పోలీస్ శాఖ వారు అనుక్షణం పెట్రోలింగ్ నిర్వహిస్తూ తరచుగా నర్సింగ్ కాలేజీని సందర్శించాలని వారు సిఐ కి తెలియజేశారు. ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ మహిళలకు రక్షణగా కాంపౌండ్ వాల్ను కూడా టెండర్లు పిలిచి వెంటనే గోడగట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఎవరు అధైర్యపడవద్దని మంచిగా చదువుకోవాలని వారు కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు డిఈఈ శ్రీనివాసు ఎమ్మార్వో కృష్ణ ఎంపీడీవో సుభాషిని ఎంపీ ఓ సత్యనారాయణ అగ్రికల్చర్ ఏవో రాజేశ్వరి ఏఈఈ మమత చుంచుపల్లి మండల అధ్యక్షులు వాసిరెడ్డి మురళి టీపీసీసీ నాగ సీతారాములు సిపిఐ నాయకులు మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ తదితర సిపిఐ కాంగ్రెస్ నాయకులు బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రెనోవా ఆసుపత్రిలో 74 వయసు వృద్ధునికి అరుదైన గుండె శాస్త్ర (టీఏవీఆర్) ఏఓర్టిక్ స్టెనోసిస్ చికిత్స...

- తక్కువ ఖర్చుతో శాస్త్ర చికిత్స అవసరం లేకుండా వాల్వ్ మార్పు...
- వైద్య బృందాన్ని అభినందించిన ఆసుపత్రి డైరెక్టర్లు నాగేష్, శివకుమార్...

గండిపేట్, సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం): 74 ఏళ్ల వయసు గల వెంట్రిక్యులర్ టాకికార్డియా సమస్యతో బాధపడుతున్న రోగికి పరీక్షల్లో నిమిత్తం తీవ్ర ఏఓర్టిక్ స్టెనోసిస్ నిర్ధారణ కావడంతో ఈ అరుదైన ఆపరేషన్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడడంతో విజయవంతం చేసిన లంగర్ హౌస్ రెనోవా ఆస్పత్రి వైద్యుడు షోయబ్ అహ్మద్ ను ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్ నాగేష్, డాక్టర్ శివకుమార్లు అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుండెకు సంబంధించిన ఇలాంటి శాస్త్ర చికిత్స చేయడం చాలా అరుదు అని పేర్కొన్నారు. అంతేకాకుండా చాలా ఖర్చుతో కూడుకున్నదని



తక్కువ ఖర్చుతో వృద్ధునికి గుండె చికిత్స (టీఏవీఆర్) పద్ధతి కాథెటర్ ద్వారా వాల్వ్ మార్పు చేసిన సంఘటనలు అరుదు అని తెలిపారు. శాస్త్ర చికిత్స అవసరం లేకుండా వాల్వ్ మార్పు చేయడం ఇదే ప్రథమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని వైద్య బృందం తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రామ మందిరం వినాయక మండపంలో ఘనంగా పూజలు

- ప్రత్యేక ఆహ్వానితురాలిగా ఎంపీ డీకే అరుణమ్మ

షాద్ నగర్ సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం)బీ షాద్ నగర్ పట్టణంలో అతి ప్రధానమైన ఆలయం శ్రీ రామ మందిరం, వినాయక మండపంలో వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రాజస్థాన్ మార్వాడి సోదరులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిత్యం పూజలతో పాటు వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి నవగ్రహాల పూజలను భక్తి భావంతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎంపీ డీకే అరుణమ్మ ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరై, స్వయంగా పూజలు నిర్వహించారు. ఆలయ వాతావరణం భక్తి కీర్తనలతో మార్మోగగా, మార్వాడి సోదరులు అఖండ భక్తి భావంతో ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్వాడి మహిళలు మరియు పెద్దలు కమిటీ సభ్యులు యువకులు చిన్నారులు పాల్గొన్నారు.





# మల్యాల ఎక్స్ రోడ్డులోని ( ఎన్ ఎస్ వి ) ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఓనమ్ వేడుకలు.



జగిత్యాల సెప్టెంబరు 4 (నిజం చెపుతాం ). మల్యాల : కేరళలో అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటైన ఓనమ్ పండుగను మల్యాల ఎక్స్ రోడ్డులోని (%చీూఎ%) ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకురాలు డా. వి. వనజా నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంట కోతకు రావడంతో ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ ఓనమని, పురాణాల ప్రకారం 10 రోజుల పాటు జరిగే ఈ వేడుకలు మహారాజ మహాబలిని ఆహ్వానించే సంజ్ఞగా కేరళ ప్రజలు జరుపుకుంటారని తెలిపారు.విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పూలతో అందమైన రంగవల్లికలు వేసి, మధ్యలో దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో మహాగణపతికి మహానైవేద్యం, పుష్పార్చన





జగిత్యాల, సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం). జగిత్యాల పట్టణ శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాగణపతికి మహానైవేద్యం సమర్పణ, మహా పుష్పాభిషేకం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకురాలు డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడుతూ, గణపతిని ఆరాధించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు. సమాజంలో ఆనందం, ఉత్సాహం నింపే ఉత్సవాలు గణేశ్ నవరాత్రులు అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల్లో భక్తిశ్రద్ధలను పెంపొందించడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు సాంప్రదాయబద్ధంగా మట్టి గణపతి ప్రతిష్ఠించడం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సుమారు 100 రకాల ప్రసాదాలతో మహానైవేద్యం, అలాగే 30 రకాల పుష్పాలతో మహాపుష్పాభిషేకం వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. విద్యార్థులు వినాయక వైభవాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, అవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజంచెపుతాం)మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ ఫేజ్-2 మంగాపురం కాలనీలలో 24 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ ప్రెసిడెంట్ వంజరి ప్రవీణ్ కరిపే, వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, సతీష్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, కృష్ణమూర్తి, కనకయ్య, అలీముద్దీన్, సలీముద్దిన్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, బాలయ్య గౌడ్, చారి, రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి కాలనీవాసులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి అన్ని చర్యలు చేపడతాం

**- డివిజన్లోని అన్ని పార్కులను ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేస్తాం**

**- బాలాజీ ఎంక్లేవ్ పార్క్ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా చేపట్టిన పార్కు అభివృద్ధి సుందరీకరణ పనులను కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి కాలనీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు డివిజన్లోని అన్ని పార్కులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పార్కులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి దోహదపడుతున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ని డివిజన్లోని సీనియర్ సిటిజన్ లు ప్రశంసిస్తూ మునుపెన్నడూ ఇంత పెద్ద ఎత్తున పార్కులను అభివృద్ధి ఎవరు చేయలేదని పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కులలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సంకల్పం గొప్పదని కొనియాడారు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా పార్కులో నూతన గజ బోని , బెంచీలని, గార్డెన్ గ్రాస్ ను కాంపౌండ్ వాల్ పెయింటింగ్ ని పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన పార్కులో మరికొన్ని బెంచీలను ఏర్పాటు చేయాల్సిందిగా గజబు చుట్టూ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా కాంపౌండ్ వాల్ కి వాల్ పెయింటింగ్ చేయాల్సిందిగా హార్టికల్చర్ అధికారులను ఆదేశించడం జరిగింది కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ఓంకార్ సింగ్, వారి కమిటీ సభ్యులు రమణ, కెనడి, షేక్ మస్తాన్ వలి, సిద్దేశ్వర్, శ్రీనివాస్ చారి శశి కుమార్ భరత్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కేశవరెడ్డి, ప్రదీప్, ప్రవీణ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కోకొండ జగన్ బింగి శ్రీనివాస్ మహమూద్ మొదలగువారు పాల్గొన్నారు

# ఆగస్టు నెలలో దేశంలో ట్రెండ్ అయిన ప్రముఖుల జాబితా విడుదల

సోషల్ మీడియాలో భారతీయ ప్రముఖుల హవా కొనసాగుతోంది. సామాజిక మాధ్యమ దిగ్గజం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) ఆగస్టు నెలకు గాను భారత్‌లో అత్యధికంగా చర్చల్లో నిలిచిన ప్రముఖుల జాబితాను తాజాగా విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ మొదటి స్థానంలో నిలవగా, టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ రెండో స్థానాన్ని దక్కించుకోవడం విశేషం.'ఎక్స్' విడుదల చేసిన టాప్-10 జాబితాలో దక్షిణాది తారల ప్రాబల్యం స్పష్టంగా కనిపించింది. మోదీ, ఎన్టీఆర్ తర్వాత తమిళ నటుడు విజయ్ మూడో స్థానంలో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాలుగో స్థానంలో ఉన్నారు. భారత క్రికెటర్ శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో నిలిచాడు.

# చిల్కానగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో కార్పొరేటర్ బన్నాల





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం) చిల్కానగర్ ఉప్పల్ డివిజన్లలో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిలుక నగర్ డివిజన్లో గత ఏడాది కంటే ఈసారి పెద్ద ఎత్తున వినాయక మండపాలు ఏర్పాటు చేశారని మండప నిర్వాహకులు అంగరంగ వైభవంగా ప్రతి మండపంలో పూజలు జరిపారని, మండప నిర్వహకులు నిమజ్జన సమయాన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఎవరికీ కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా పోలీస్ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది బాలాజీ ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ నవరాత్రుల ప్రత్యేక పూజ అనంతరం లడ్డూ వేలం పాటలో కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి 62,000/- రూపాయలకు దక్కించుకున్న స్వామివారి లడ్డుని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ చేతుల మీదుగా అందుకున్నారు,అనంతరం స్వామివారి దొతిని 32000, వేలకు శరభయ్య స్వామివారి కలశాన్ని 24, 999 రూపాయలకు స్వరూపారాణి దక్కించుకున్నారు బాలాజీ ఎంక్లేవ్ లో కల్చరల్ ఆక్టివిటీస్ లో గెలుపొందిన విజేతలకు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బహుమతులు అందజేశారు అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బిసి సంఘం ప్రధాన కార్యదర్శిగా శివరాం ప్రసాద్.



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బిసి సంఘం యూత్ ప్రధాన కార్యదర్శిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ జేపీ నగర్ కు చెందిన శివరాం ప్రసాద్ నియమితులయ్యారు. బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్ర%శీ% అందుకున్న శివరాం ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, ఈ పదవి బాధ్యతలు అప్పగించన కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి, వారి అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. అన్నీ వేళల్లో అందుబాటులో ఉంటూ బీసీల హక్కుల సాధనకు పోరాటం చేస్తానని, ఉద్యోగ, ఉపాధి కల్పన అవకాశాల కోసం శాయశక్తులుగా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు.

# 6 తేదిన సామూహిక గణేష్ నిమజ్జనం...



గండిపేట్, సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం): 6 తేదీన సామూహిక గణేష్ నిమజ్జనం చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ కన్వీనర్ గోపాల సంజయ్ కుమార్ పిలుపును ఇచ్చారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని గణేష్ మండప నిర్వాహకులు 6 తేదీన ఉదయం 11 గంటలకు మండపాల నుంచి గణనాథులను తరలించేందుకు కృషి చేయాలని ఆయన మండప నిర్వాహకులను కోరారు. ప్రతి ఒక్కరు పోలీసులతోపాటు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వారికి సహకరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 7వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ఉండడంతో మండప నిర్వహకులు 6వ తేదీన గణేష్ నిమజ్జనం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# జై బోలో గణేష్ మహారాజ్ కి జై మారబోయిన రవి యాదవ్.





శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపినగర్ లో పలు గణేష్ మండపాలకి లచ్చగొని శ్రీకాంత్ యాదవ్ మరియు రమేష్ పిలుపు మేరకు ముఖ్య అతిథిగా మారబోయిన రవి యాదవ్ విచ్చేశారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవం అంటేనే కుల మత బేధాలు లేకుండా చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే పండగనే ఈ గణేష్ ఉత్సవం. ఏ మంచి పని మొదలుపెట్టిన ముందుగా పూజ ఇచ్చేది గణనాథునికే అని చెప్పకు వచ్చారు. భారతదేశంలోని ప్రజలు అంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని బొజ్జ గణపయ్యకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన ప్రసాదంలో మారబోయిన రవి యాదవ్ పాలుగోన్ని దగ్గరుండి వంట మార్పు అన్నీ చూసుకొని తన చేతులతోనే వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్,గంగాధర్ గౌడ్,ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, సాయి నందన్ ముదిరాజ్,పవన్,స్వామినాథ్,శంకర్,రమేష్,మూర్గేష్,రఘు, కుమార్, శ్రీకాంత్, శ్రీను, సాయి, పునీత, ఏశ్వంత్, పవన్, హర్ష, సాయి కిరణ్, దివ్య, పద్మ, జ్యోతి,భాగ్య, లలిత గోపి నగర్ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మా ప్లాట్లు మాకు ఇప్పించండి..

**- మారుతి హిల్స్ కాలనీ బాధితులు**




సోమాజిగూడ, సెప్టెంబర్ 4 ( నిజం చెప్తాం): తమ పాట్లను దక్కకుండా చేస్తున్నారని సియేట్ మారుతి హిల్స్ కాలనీ బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేఖరుల సమావేశం లో సియేట్ కాలనీలో స్థలాలు కొన్న కస్టమర్స్ డాక్టర్ సదానందం, ఓరుగంటి రాజేంద్రప్రసాద్, నాగేందర్, ప్రభకర్లు మీడియాతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, గుట్టల బేగంపేటలోని సర్వేనం.12,13లో సియేట్ మారు తి హిల్స్ కాలనీ నివాసితుల పాట్లు ఉన్నాయని తెలిపారు. తమ పాట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం, అల్లాపూర్ గ్రామం సర్వే నం.30లోని సున్నం చెరువులో ఉన్నాయంటూ పేర్కొనడం అన్యాయమన్నారు. ఎస్టీఎల్ లో ఉన్నాయంటూ హైడ్రా ప్లాట్లను రోడ్లను కూలగొడు తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వాధికారులు జోక్యం చేసుకొ ని న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డా. సదానందం, డా. సాంబశివరావు, రాజేంద్రప్రసాద్, కుద్దీన్, నాగేందర్, కృష్ణ మూర్తి, ప్రభాకర్, జయశ్రీ, నవీన్ పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చాం








**- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం**
**- వచ్చే పదేండ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం సీఎం రేవంత్ రెడ్డి**
**- పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాం.మంత్రి పొంగులేటి**
**- డబుల్ ఇండ్లతో మభ్యపెట్టిన టీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి**
**- బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ,హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి,రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘు రాం రెడ్డి లతో కలిసి బుధవారం ఆ పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి గారికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని సీఎం తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి ఆశలను వమ్ము చేశారని అన్నారు. పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్ధతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు హౌసింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదరికం తమకు ఎక్సర్షన్ కాదని, జీవన విధానంలో ఒక భాగం అని, పేదరికం తరమాలని తాము కృషి చేస్తున్నామని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డు జారీ లేదని, కనీసం కొత్త పేర్ల నమోదు కూడా చేయలేదని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లుఅందించామని అన్నారు. గతంలో పేదలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే నేడు తమ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ పంచాయతీలలో తమను లాగవద్దని, పేదలకు రేషన్ కార్డుల పంచే కార్యక్రమంలో బిజీగా ఉన్నామని సీఎం తెలిపారు. 25 లక్షలకు పైగా రైతులకు 20 వేల 600 రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. గత 20 నెలల కాలంలో లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. 50 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదల తలరాతను మార్చేందుకు విద్య చాలా కీలకమని, ప్రస్తుత సంవత్సరం విద్య రంగంపై 40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు,200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రి వర్యులను ఆదేశించారు. లిజిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా , గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. లిరెవెన్యూ, హౌ సింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారుముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వరావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారుప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 2004 నుంచి 2014 మధ్య సమయంలో వైఎస్ఆర్ హయాంలో 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అదే విధంగా ప్రస్తుతం కూడా అర్హులైన చివరి పేద వారి వరకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, సన్న బియ్యం సరఫరా, 7 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు. లిఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారులిఅశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ముందు ఉందని అన్నారు. నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు. లికొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కొల్పోకుండా ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ,రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు కోరం కనకయ్య, పినపాక పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హౌసింగ్ ఎండి. విపీ గౌతం, అదనపు కలెక్టర్ లు, మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం రోజు ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు

**- తిరుమలాయ పాలెం ఎస్సై కూచిపూడి జగదీష్.**



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 4 నిజం చెప్పుతం న్యూస్,,తిరుమలాయ పాలెం మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుమలాయ పాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ హెచ్చరించారు. వినాయకుని నిమజ్జన ఊరేగింపు ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన,బైకులతో రేసులు చేసిన,డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని మండల ప్రజలకు తెలియజేశారు

## తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ ఆరేపల్లి అన్వేష్ మణుగూరు కు బదిలీ



**- మేనేజర్ అన్వేష్ ను శాలువాతో సన్మానించి వీడ్కోలు తెలిపిన సీపీఐ ఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రజాసంఘాల నాయకులు**

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 4 నిజం చెప్పుతం న్యూస్,,తిరుమలాయపాలెం మండలంలోని తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ సేవలు అమోఘం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ ఆరేపల్లి అన్వేష్ గత ఆరు సంవత్సరాల నుండి ఇదే తిరుమలాయపాలెం మండలంలో సుబ్లేడు గ్రామ బ్యాంకులో మూడు సంవత్సరాలు మేనేజర్ గా పని చేశారు తరువాత తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బదిలీపై మండల కేంద్రంలో నిధులు నిర్వహించారు ఈరోజు గురువారం బదిలీపై తిరుమలాయపాలెం నుండి మణుగూరుకు ట్రాన్స్ఫర్ అయ్యారు తెలంగాణ గ్రామీణ బ్యాంకు నిధులు నిర్వహించి బదిలీగా కొత్తగూడెం భద్రాద్రి జిల్లా మణుగూరు వెళ్లుతున్న ఆరేపల్లి అన్వేషను సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రజాసంఘాల ఆధ్వర్యం సన్మానించడం కృతజ్ఞతలు తెలియజేసారు ఈ యొక్క సందర్భంగా మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండలంలో ఆరు సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందించడంలో కష్టపడి పనిచేసే మనస్తత్వం రైతులు కూలీలు పేదల పట్ల సేవలందించే దాంట్లో కష్టపడి పని చేశాడని ప్రజలు మన్నలు పొందాడని ఉ ద్యోగం ఒత్తిడితో కాకుండా ప్రజల మనలను పొందినప్పుడే నిజమైన పూర్తి చేసిన వారు అవుతామని మండల ప్రజల తరపున ఆరు సంవత్సరాలు సేవలందించినందుకు అభినందనలు తెలియజేశారు యొక్క కార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు పోలబోయిన ముత్తయ్య బొజ్జ ముత్తయ్య ఉమేష్ వెంకటేష్ కృష్ణ సిబ్బంది సన్మానించి శాలువాతో ఘనంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువూరు పార్టీ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభినందనలు తెలుపుతూ పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి: గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి...



గండిపేట్, సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం): గోల్కొండ డివిజన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వహకులు ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి గోల్కొండ డివిజన్ కన్వీనర్ గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండప నిర్వాహకులు నిమజ్జనం కోసం గణనాథులను తరలించేందుకు పశ్చిమ మండల ఆర్టీవో కార్యాలయం అధికారులను సంప్రదించి వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గణేష్ నిమజ్జనంలో పోలీసుల వారి సూచనలు పాటిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు.

# మండల కేంద్రంలో రెండవ రోజు అఖిలపక్షాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు

**- సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను టిడిపి నాయకులు కొండబాలా కరుణాకర్ రావు బీఎస్పీ నాయకులు వెన్నబోయిన రమేష్ యాదవ్**

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 4 నిజం చెబుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 254లో ఉన్న సర్వే నెంబరు ప్రభుత్వ భూమిలో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని రెండో రోజు రిలే నిరాహార దీక్షలు మండల కేంద్రంలో 254 ప్రభుత్వ సర్వే నెంబర్ భూమిలో ఐటిఐ కళాశాలని భవనాన్ని నిర్మించాలని కోరుతూ రెండో రోజు అఖిలపక్షాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. నిరాహార దీక్షలను ఉద్దేశించి తెలుగుదేశం జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను టిఆర్ఎస్ మండల నాయకులు శంకర్ నాయక్ బిఎస్పీ డివిజన్ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పునుగుల సుధాకర్ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ ఐటిఐ కళాశాల రోడ్డు పక్కన నిర్మించడం వల్ల విద్యార్థులందరికీ అన్ని గ్రామాలకు సెంటర్ గా ఉంటుందని విద్యార్థులందరికీ సౌకర్యంగా ఉంటుందని అందుకోసం ఇప్పటికైనా ప్రభుత్వం మంత్రి స్పందించి మంజూరైన ఐటిఐ కళాశాలను రోడ్డు పక్కన నిర్మించి ఆదుకోవాలని వారన్నారు అట్లాగే సెంటర్ లైటింగ్ పబ్లిక్ టాయిలెట్ ఎండిఓ ఆఫీస్ కాంప్లెక్స్ ఇంటి స్థలాలు ఎస్సీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ కి నిధులు మంజూరు చేయాలని ఆగిపోయిన షాదీ ఖానా పనులు పూర్తి చేయాలని అనేక దబ్బలుగా ఆందోళన చేస్తున్న పట్టించుకోవటం లేదని ఇప్పటికైనా మంత్రి చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్మించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు కొమ్ము పూలే నల్లగట్టు శంకర్ సిపిఎం నాయకులు కొమ్ము నాగేశ్వరావు నర్సుల వెంకటేష్, పూలు పైన ముత్తయ్య బొజ్జ ముత్తయ్య టిఆర్ఎస్ తెలుగు యువత నాయకులు హరిహరన్ ఉప్పలయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ఆసక్తిగల మహిళాల నుండి దరఖాస్తుల స్వీకరణ

**- మండల ఇన్ చార్జి విద్యాధికారి సర్దార్ నాయక్...**



మాడ్గుల సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం):మండల కేంద్రానికి మంజూరైన ఫ్రీ ప్రైమరీ (పూర్వ ప్రాథమిక)పాఠశాలలో బోధించడానికి బోధకులను,ఆయాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. బోధించడానికి ఆసక్తిగల మహిళలు 12వ తరగతి, ఆయా ఏడవ తరగతి ఉత్తీర్ణులైన వారి నుండి ఈ నెల 6వ తారీకు వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నిరంతర విద్యార్థి వినూత్న బోధనలో మేటి 2014 జాతీయ ఉత్తమ.ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.పెసర ప్రభాకర్ రెడ్డి






తిరుమలాయపాలెం సెప్టెంబర్ 4 నిజం చెబుతాం న్యూస్,, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెం లో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి సైన్స్ టీచింగ్ త్రు ఎక్స్పరిమెంట్స్ అండ్ ప్రాజెక్ట్స్– ప్రయోగాలు, ప్రాజెక్టులు, క్షేత్ర పరిశీలన డిసెక్షన్ల ద్వారా వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తూ గత సంవత్సరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనారు. బోధనాభ్యసన ప్రక్రియలలో అవసరమైన ప్రతి చోట లెర్నింగ్ బై డూయింగ్ అనే పద్ధతిని పాటిస్తూ అవసరమైన చోట డిజిటల్ బోధనలను బోధనాభ్యసన ప్రక్రియలలో అనుసంధానం చేస్తూ బోధించడం ద్వారా వివిధ రకాల విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధిస్తున్నారు.పాఠ్యపుస్తకాల పైన గల క్యూఆర్ కోడ్స్ ని స్కాన్ చేయించడం ద్వారా పాఠ్యపుస్తకంలో ఉన్నటువంటి డిజిటల్ కంటెంట్ను పూర్తిస్థాయిలో విద్యార్థులు వినియోగించుకునేలా అవగాహన పరుస్తున్నారు.అదేవిధంగా పాఠశాలలోని ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను సద్వినియోగపర్చుకోవడం, వినియోగించుకోవడం ద్వారా డిజిటల్ బోధనలను ప్రభుత్వ బడులలో చదువుతున్న పేద విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. వివిధ సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహించడంలో మేటిధరిత్రి దినోత్సవం రోజు మొక్కలు నాటించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పైన అవగాహన కల్పించడం,జాతీయ అవార్డు వచ్చిన సందర్భముగా వచ్చిన డబ్బులలో 40 వేల రూపాయలను సొంతంగా వెచ్చించి సైన్స్ మెటీరియల్ మరియు గ్రంథాలయ పుస్తకాలను సమకూర్చారు.అదేవిధంగా తాను అధ్యక్షులుగా ఉన్న లయన్స్ క్లబ్ నుండి 15 వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ కిట్టును పాఠశాలకు అందించారు. మరియు ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ హ్యూమన్ వాల్యూస్ అనే సంస్థ ద్వారా 40 వేల రూపాయల విలువ గల గ్రంథాలయ పుస్తకాలను మరియు 10 వేల రూపాయల విలువగల బీరువాను గ్రంథాలయానికి అందించారు. అదేవిధంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా సైన్స్ ల్యాబ్ కోసం రెండు లక్షల రూపాయల హామీని పొంది ఉన్నారు.

# వికలాంగుల, ఆసరా పింఛన్ దారుల ఉద్యమం ఉధృతం చేయాలి మందకృష్ణ మాదిగ

**- ఈనెల 8న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్న**
**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..**



అదిలాబాద్ సెప్టెంబర్ 04,(నిజం చెబుతాం) అదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక రెవెన్యూ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ జిల్లా విస్తృత స్థాయ విలేకరుల సమావేశంలో గురువారం జిల్లా అధ్యక్షులు కలెపల్లి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గత రెండు నెలలుగా వికలాంగుల, ఆసర చేయూత పింఛన్లు పెంచాలని పోరాటం చేస్తూనే ప్రభుత్వ స్పందించే వరకు ఉద్యమ కార్యచరణన ప్రకటించడం జరుగుతుంది,ఈనెల 8న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా ఉంటుంది కావున 12వ ,తేదీనజిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఎమ్మార్వో ఆఫీసులను దిగ్బంధంచేయడంజరుగుతుంది, 21 నుండి 26 తేదీల వరకు అన్ని గ్రామ పంచాయతీల ముందు పెన్షన్ దారుల నిరాహార దీక్షలు కొనసాగుతాయి, 27న రాష్ట్ర పరిధిలోని అన్ని రహదారులను దిగ్బంధం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ఉద్యమ కార్యచరణ ను జయప్రదం చేయడం కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పింఛన్దారులందరూ సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి శ్రీను మాదిగ, సీనియర్ నాయకులు, దాసరి అశోక్, అదిలాబాద్ రూరల్ మండలం ఇంచార్జ్ కడదారపు పోచన్న, తరుడి శంకర్, అభిలాష్, వీహెచ్పీఎస్ నాయకులు సోన్ కామ్లే దేవిదాస్ జంలే నాందేవ్, కనక కిషన్, పంద్రం సంతోష్, షేక్ మనోద్దీన్, విట్టల్, కిషోర్ స్వామి విలాస్, కౌశిక్ శ్రీను పాల్గొన్నారు,

# గణనాథుని సన్నిధిలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



జన్నారం,సెప్టెంబర్ 04,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో సిద్ది వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం దగ్గర గురువారం మాజీ సర్పంచ్ పేరం మానస–శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గురువారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు దాదాపు 500 మంది భక్తులకు అన్నదానం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాగంశెట్టి ప్రవీణ్,పంచెరుపుల సాగర్,పేరం మహేందర్,పేరం రాజేందర్, కొత్తపెల్లి రమేష్,తోట యోగేందర్,ఇండ్ల సాయికుమార్,కొలిమికుంట రమణాచారి,కొత్తపెల్లి సురేష్,పంచెరుపుల పోషన్న, రాజ్ కుమార్,అచ్చె సాయి కుమార్,చందనగిరి వెంకటేష్,గ్రామ పెద్దలు తేజావత్ భరత్ నాయక్,నిర్వాహకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ పద్మావతి నగర్ గణేష్ మండపం వద్ద ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

కోదాడ, సెప్టెంబర్ 04( నిజం చెపుతాం) కోదాడ పట్టణంలోని ఉత్తం పద్మావతి నగర్ లో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో సాంకృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బిల్డర్ కొండా రాంబాబు పాల్గొని స్వామి వారికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు అనంతరం శివాజీ యూత్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొండ రాంబాబును శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు ప్రతి సంవత్సరం గణేష్ మండపం వద్ద సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులను పలువురును అభినందించారు ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నవారు మండవ ప్రసన్నకుమార్ హనుమాన్ యూత్ సభ్యులు వెన్నా సీతారామ్ కాసాని నాగేశ్వర్ రావు కట్టె కోల గోవింద్ గుండు అంజి వేణు వీరేంద్ర వర్మ గురవయ్య సతీష్ మరియు శివాజీ యూత్ సభ్యులు సుధర్శన్ సందీప్ శ్రీరామ్ నికిల్ సుధాకర్ శ్రీధర్ హేమంత్ జశ్వంత్ కిరణ్ తది తరులు పాల్గొన్నారు.



# నిఘా నీడలో భైంసా, గణేష్ నిమజ్జన శోభాయాత్ర వెళ్ళే మార్గంలో,4 డ్రోన్లు, అదనంగా 120 సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా





**- భైంసా పట్టణంలోని గణేష్ శోభాయాత్ర కోసం 600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు**
**- గణేష్ బందోబస్తునుద్దేశించి అధికారులకు, సిబ్బందికి దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)భైంసా పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలైన ఏర్పాట్లు చేయబడ్డాయని జిల్లా ఎస్పీ తెలిపారు.భైంసా పట్టణంలో జరిగే గణేష్ శోభాయాత్ర కోసం సుమారు 600 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నియమించబడి,120 సిసి కెమెరాలను,4 డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాలు అన్ని కూడా హైదరాబాద్ లో ఉన్న కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేశామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..గణేష్ శోభాయాత్రలో పాల్గొనే భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా కొనసాగే విధంగా చూడాలన్నారు.శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ పోలీసు విభాగం తరపున బలమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా భైంసా పట్టణంలో ముఖ్య రహదారులపై ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తూ, ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతల భంగం కలిగించే ఎటువంటి సంఘటనలు జరగకుండా సమన్వయంతో, ఓపికతో పనిచేయాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర రూట్‌ను పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నిమజ్జన ఘాట్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద అదనపు బందోబస్తు అమలు చేయాలని ఆదేశించారు.బందోబస్తు విధులు నిర్వహించుటకు మేము, మా సిబ్బంది, సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు,పోలీసు సిబ్బంది

# జి ఎస్ టి పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేసిన ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణింద్ర




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 3 (నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి పై తీసుకున్న నిర్ణయానికి హర్షంవ్యక్తం చేస్తూ బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫనీంద్ర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు ధర్మారెడ్డి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి విషయంలో పై తీసుకున్న నిర్ణయం చాల మంచిదని ఈ విధంగా ఇంకా సామాన్య ప్రజలకు మేలు చేసే ఎన్నో నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకుంటారని ధీమా వ్యక్తం చేసారు ఈ సందర్బంగా అధ్యక్షులు ఫనీంద్ర మాట్లాడుతు అవినీతి లేని పాలన , దేశ ఆర్థిక వ్యవస్థను సక్రమ మార్గం లో పెట్టడమే కాకుండా మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వారికి నిత్యావసరాల వస్తువుల పై భారం తాగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఊరట లభించిందన్నారు ఉప్పల్ పట్టణ ప్రజల తరుపున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేసారు ఈ ప్రెస్ మీట్లో సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ యువ మోర్చా నాయకులు ఆడెపు రమేశ్ పాల్గొన్నారు

# జీళ్ళచెరువు మందుల బజార్ లో 48 రకాల నైవేద్యాలతో వినాయకుడికి పూజలు



**- అన్నదానంను ప్రారంభించిన ఇంటూరి శేఖర్ రావు**

పాలేరు, సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని మందులబజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు గురువారం సెమిఅష్టోత్తర పూజ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఎల్లమ్మ, కమిటీ సభ్యులు పీతల మీద కుర్చోని 48 రకాల వంటలు, పిండివంటలు, స్వీట్లు, కూరలు నైవేద్యాలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ పూజలు చేసి ఆశీర్వదించారు. పదుల సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు. అన్నదానం ప్రారంభించిన ఇంటూరి శేఖర్ రావు.జీళ్ళచెరువు గ్రామంలోని మందుల బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఇంటూరి శేఖర్ రావు, సంధ్య దంపతులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. మందుల బజారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 1000మందికి అన్నదానం చేశారు. గ్రామం మొత్తం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఎల్లమ్మ దంపతులు, గాదే వెంకటేశ్వరావు, పోటు వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీకాంత్, పెంద్ర ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, జి వీరబాబు, వెంకటేశ్వర్లు, ఉపేందర్, ఉప్పయ్య, హరీష్, వెంకన్న, జి. వెంకన్న, రిక్కి, రమేష్, సత్యం, గురువులు, పెద్ద గురువులు, వాడపల్లి గోపాల్, తరుణ్, చిన్న వెంకన్న, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల కోసం కట్టినా... పార్కింగ్ అడ్డాగా మారిన బస్ షెల్టర్

**- వారిపై చర్యలు తీసుకోవాలంటూ మహిళల ఆవేదన**




నాగారం సెప్టెంబర్ 04. నిజం చెపుతాం ప్రజలకు ప్రయాణ సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ప్రయోజనం లేకుండా పార్కింగ్ అడ్డాగా మారింది. ఎవరికి ఉపయోగం కావాలో తెలియని ఈ పరిస్థితిపై నాగారం మండల ప్రజలు, ప్రయాణికులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం, ఎండ, కూర్చోవడానికి, ప్రయాణికుల కోసం ప్రభుత్వం వేల రూపాయలుతో క ట్టిస్తే, ప్రయాణికులు,బయట నిలబడాల్సినా పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వివిధ శాఖల అధికారులు, అటువైపు చూస్తూ పోతున్నారు తప్ప, సరియైన చర్యలు తీసుకోవడం లేదని మహిళా ప్రయాణికులు, మండల ప్రజలు, బహిరంగంగా ఆరోపిస్తున్నారు.స్థానిక అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని మహిళలు, ప్రయాణికులు, కోరుతున్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి**

నాగారం సెప్టెంబర్ 04. నిజం చెప్పుతాంనాగారం మండల వ్యాప్తంగాగ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామాలలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరు బాటలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. వర్ధమాన కోట గ్రామంలో ఉన్న కేజీబీ పాఠశాలకు రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే రోడ్డును నిర్మించాలని కోరారు. ప్రభుత్వం రెండు సంవత్సరాల అవుతున్న గ్రామపంచాయతీకి ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజలు సమస్యలు చెబుదామనుకుంటే వినేవారు దిక్కులేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు 20వేల రూపాయల



చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా వీధుల్లో నీళ్లు నిలువ ఉండడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అంటు రోగాలు, విష జ్వరాల బారిన పడుతున్నారని అంటువ్యాధులు, విష జ్వరాల వారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేనందుకు ప్రభుత్వం వెంటనే పారిశుధ్య నిధులు విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడెం కుమార్, గుడుపురి వెంకటేశ్వర్లు, నాయకులు దేవరకొండ వెంకన్న, మల్లయ్య, పుల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దిగ్గి బ్రహ్మం**

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 4 నిజం చెపూతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సిపిఎం జిల్లా పార్టీ కమిటీసభ్యులు దిగ్గి బ్రహ్మం మరియు మండల కమిటీ సభ్యులు పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకుంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేసినారు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి వారితో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మామూలుగా గ్రామంలో డ్రైనేజీ లెవెల్ లేక వరదలు ఎక్కువ వస్తాయినీళ్లు వచ్చి వెళ్ళినప్పుడు ప్రజలు నువ్వు లేక పోతున్నామని చెబుతున్నారు ఇండ్లు లేక పట్టాలు కట్టుకుని జీవిస్తున్నారు వర్షం వస్తే తల దలుచుకోవడానికి గుడిసె సక్రమంగా లేదని వారు చాలామంది ఉన్నారు అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేసినారు వితంతు వికలాంగులకు పెంచిన పెన్షన్ ఇవ్వాలని గ్రామంలో వీధులు



కుక్కలు బాగా ఉన్నాయని పిల్లల్ని పెద్దల్ని కలుస్తున్నాయని వాటితోపాటు కోతులు కూడా విపరీతంగా ఉన్నాయని కోతుల ప్రజలపై ఎగబడి కరుస్తున్నాయి వాటికి భయపడే విద్యార్థులు పిల్లలు బయటికి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని వారు ప్రజలుడిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో సిపిఎం నాయకులు శెట్టి వీరస్వామి బుజ్జిబాబు శ్రీను పుల్లయ్య లక్ష్మయ్య వెంకన్న సైదమ్మ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఐసి వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మీద వ్యాసరచన పోటీలు

నాగారం సెప్టెంబర్ 04. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శనివారం నాడు 69వ భారతీయ బీమా సంస్థ వారోత్సవాల సందర్భంగా తిరుమలగిరి భారతీయ భీమా సంస్థ శాఖ వారి సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణ అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 9 మరియు 10వ తరగతి విభాగంలో ప్రథమ ఆడెపు గగన శ్రీ ద్వితీయ స్థానం జటంగి శ్రీనివాసు తృతీయ స్థానం సుస్మిత సాధించగా అదేవిధంగా 6 7 మరియు 8వ తరగతి విభాగంలో ప్రథమ స్థానం జై తేజస్విని ద్వితీయ స్థానం ఎం ధనుశ్రీ మరియు తృతీయ స్థానం కె అక్షిత సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ బీమా సంస్థ తిరుమలగిరి శాఖ మేనేజర్ దేవరకొండ ఇనిల్ కుమార్ మాట్లాడుతూ భారతీయ బీమా సంస్థ బీమా చేసిన ప్రతి ఒక్క కుటుంబానికి భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా భారతీయ బీమా సంస్థ విద్యార్థులకు పదవ తరగతిలో 90% పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు భారతీయ బీమా సంస్థ వారి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ వారు విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు చేస్తారని అన్నారు అర్హత కలిగిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్ కి అప్లై చేసుకోవాలని కోరారు.తదుపరి



వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారిని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు,ఎల్ఐసి ఏజెంట్లు కడారి సోమయ్య, గిలకత్తుల సత్యనారాయణ, గుమ్మడవెల్లి శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

# విద్యార్థులు సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి






హుజూర్ నగర్ సెప్టెంబర్ 4 నిజం చెపుతాం న్యూస్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలిక ఉన్నత పాఠశాల వివియం పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుటకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్ సైన్స్ ప్రదర్శనను ఇచ్చారు. వారు మాట్లాడుతూ సైన్స్ విజ్ఞానాన్ని నేర్చుకొని నిత్యజీవితంలో వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిరెల్లి శ్రీనివాసరెడ్డి దాడి నర్సిరెడ్డి తాతరాజు శ్రీనివాస్ సిస్టర్ అనిత జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు జిల్లా ఉపాధ్యక్షులు పివి దుర్గాప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి అంటూ వినతిపత్రం అందజేత

నాగారం సెప్టెంబర్ 04. నిజం చెపుతాం నాగారం మండల రెవెన్యూ పరిధిలో నీ పెద్ద చెరువు కింద భాపని భావి సమీపం లో సాగు నీటి కాలువను గుంతకండ్ల సురేష్ రెడ్డి కబ్జా చేసి పెన్సింగ్ వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని రైతులు ఆరోపిస్తున్నారు.గురువారం మండల డిప్యూటి తహసిల్దార్ షాహిన్ బేగం కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఉన్న



కలువ నుండి పొలాలకు వెళ్లే వాళ్ళమని పెన్షన్ వేయడంతో దారి లేక పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రెవిన్యూ అధికారులు స్పందించి విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎలుక శ్రీను తంగెళ్ళ సత్యనారాయణ శివరాత్రి విజయ్ మల్లమ్మ సునీత రేణుక వీరయ్య వెంకన్న రవి నరేష్ జోతయ్య నర్సయ్య తదితరులు ఉన్నారు.

# వెంకట సాయి దుర్గ అపార్ట్మెంట్లో గణేష్ లడ్డు ను కొణతం కృష్ణారెడ్డి కైవసం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 4 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వెంకట సాయి దుర్గ అపార్ట్మెంట్ గణేష్ మండపం వద్ద ఉన్న లడ్డును11,116 లకు వేలంపాటలో కొణతం కృష్ణారెడ్డి లడ్డును దక్కించుకున్నాడు. చిన్న లడ్డును పాపినేని వెంకట దుర్గారావు,10116, కలశం జంగిల్ ఝాన్సీ,7,116లకు





వేలంపాటలోదక్కించుకున్నారు,వెంకట సాయి దుర్గ అపార్ట్మెంట్లో నవరాత్రులు ముగించుకొని గురువారం భారీగా శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కొణతం కృష్ణారెడ్డి, శివ చరణ్ రెడ్డి, మన్యం దుర్గారావు, రవి,కొణతం అప్పిరెడ్డి, తాళ్ల వెంకట్ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, పోరెడ్డి మధు, తాళ్ల సురేష్ రెడ్డి, పో రెడ్డి సోమిరెడ్డి, కాసాని శ్రీనివాస్ సంకలమద్ది రాం రెడ్డి, గోలి సైదిరెడ్డి వెంకట్రెడ్డి శ్రీనివాసరావు,కొణతం రంగారెడ్డి యారవ సురేష్ దేవులపల్లి శంకరాచారి, సోమయ్య, శంకర్ రామ్ రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక:

రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు.ప్రతి ఏటా సెప్టెంబర్ 5న జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎంపిక చేసి సన్మానిస్తారు. ఈ సంవత్సరము ప్రకటించినా ఉత్తమ ఉపాధ్యాయుల లిస్ట్ లో సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు గువలకొండ శ్రీనివాస్ భౌతికశాస్త్ర విభాగంలో, కైరి పద్మ ఇంగ్లీష్ విభాగంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేసి, బోధనలో ప్రతిభ కనబరిచి, విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయులే ఈ అవార్డుకు ఎంపికయ్యారని.





ఉపాధ్యాయ దినోత్సవం రోజున వీరి కృషికి గౌరవం లభించనుందని [illegible] ప్రధానోపాధ్యాయులు వివిఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. వీరిరువు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎం శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కంది సుజాత రెడ్డి, ఉపాధ్యాయ బృందం కొండి కొప్పుల రవి, ముంజ రమ, వోద్యారపు మధు సుధన్, వేముల అంజలి, లత, త్రివేణి, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ఫోటోను ప్లెక్సీలో పెట్టకుండా దళిత జాతి మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వెలిచాల రాజేందర్రావు

కరీంనగర్ సెప్టెంబర్ 4(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి మాట్లాడుతూ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను ఫ్లెక్సీలో పెట్టకుండా దళిత జాతి మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న




కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.గత పది సంవత్సరాలనుంచి పార్టీని బ్రతికిస్తూ,నీలాంటి వెలమ దొర పోకడలను మట్టి కరిపించి



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గెలిచిన చరిత్ర మా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ది. మీకు కూడా పార్టీలో టికెట్ అధిష్టానం తో ఇప్పించి మీ వెనకాల ఉండి మీకోసం ఆహర్నిశలు కష్టపడ్డ వ్యక్తికి ఇలా చేయడం తగదని,మర్యాదగా మా ప్రజానాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ కి క్షమాపణ చెప్పకపోతే మీ ఇంటిని ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను.

# ఎమ్మెల్యే ఫోటోను పెట్టకుండా దళితుల మనో భావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారు

**- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి:**

ఇల్లంతకుంట సెప్టెంబర్ 4(నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి మాట్లాడుతూ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను ఫ్లెక్సీలో పెట్టకుండా దళిత జాతి మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర




పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.గత పది సంవత్సరాలనుంచి పార్టీని బ్రతికిస్తూ,నీలాంటి వెలమ దొర పోకడలను మట్టి కరిపించి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గెలిచిన చరిత్ర మా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ది. మీకు కూడా పార్టీలో టికెట్ అధిష్టానం తో ఇప్పించి మీ వెనకాల ఉండి మీకోసం ఆహర్నిశలు కష్టపడ్డ వ్యక్తికి ఇలా చేయడం తగదని,మర్యాదగా మా ప్రజానాయకుడు కవ్వంపల్లి సత్యనారాయణ కి క్షమాపణ చెప్పకపోతే మీ ఇంటిని ముట్టడిస్తామని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను.

# పద్మశాలి వినాయక మండపంలో ప్రత్యేక పూజలు, అన్న దానం

తంగళపల్లి, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కొండయ టెంపుల్లో పద్మశాలి వినాయక మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి, అన్నధానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తంగలపల్లి ఎస్సై ఉపేంద్ర చారి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, నాయకులు, భక్తులు పాల్గొన్నారు



# గణేష్ శోభయాత్ర , మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రజలంతా శాంతియుతంగా జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ శ్రీ. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగలను ప్రజలంత శాంతియుతంగా, కొలవంతాలకతీతంగా జరుపుకోవాలని మతసామరస్యాన్ని చాటాలని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పండుగల సందర్భంగా ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించాలని , ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే సంబంధిత లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# రాత్రి 10 గంటల వరకు గణేష్ శోభయాత్ర పూర్తి చేయాలి

**- గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వివిధ మండల గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల నిమజ్జనం, శోభయాత్రను గురించి జిల్లా ఎస్పీ నిబంధనలు విధించారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వినాయక చవితి చివరి ఘట్టమైన గణేష్ నిమజ్జన శోభయాత్ర రాత్రి 10 గంటల వరకు పూర్తి చేయాలన్నారు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనపర్తి హెల్త్ యాప్






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)గురువారం కలెక్టర్ వనపర్తి మండలం కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదు అయి ఉన్న మధుమేహం, క్షయ వ్యాధి గ్రస్తుల వివరాలు వనపర్తి హెల్త్ యాప్ లో తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరి వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, వారి మొబైల్ నెంబరు, వివరాలు సరిగ్గా ఉన్నాయా లేవా అనేది ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి తిరిగి తనిఖీ చేయించాలని ఆదేశించారు. అన్ని వివరాలు సరిగ్గా ఉండాలని, మధ్యలో వారు తీసుకున్న వైద్య చికిత్స వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ యాప్ లో లెప్రసి వ్యాధిగ్రస్తుల వివరాలు, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల వివరాలు సైతం అప్లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాప్ లో అప్లోడ్ చేసిన ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ గుర్తింపు కార్డు ఉండే విధంగా వివరాలు నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనపర్తి హెల్త్ యాప్ లో ఇదే విధమైన వివరాలు నమోదు చేసేవిధంగా చూడాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు.అనంతరం పి.హెచ్.సి లో వైద్యం పొందుతున్న బాలింతలతో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలు ఎలా వున్నాయి ఇక్కడ? కనీస మౌలిక సదుపాయాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి. లో మంచి వైద్య సేవలు ఉన్నాయని ఇబ్బందులు లేవని రోగులు సమాధానం ఇచ్చారు.ఆసుపత్రికి అవసరమైన మరమ్మతులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు ఇవ్వాలని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వైద్య అధికారిని సూచించారు.జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, వనపర్తి మండల తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సివిల్ సప్లై నిబంధనల ప్రకారం రైస్ మిల్లు ఏర్పాటు చేయాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)ఘణపురం మండలంలో ఎస్వీఎస్ ఇండస్ట్రీస్ కొత్త రైస్ మిల్లును ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేసుకోగా...గురువారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ మిల్లుకు సంబంధించిన అనుమతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిబంధనల ప్రకారం మిల్లును ఏర్పాటు చేయాలని యజమానికి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.అనంతరం వనపర్తి మండలంలో ఉన్న ఆంజనేయ ట్రేడర్స్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రైస్ మిల్ లో ఉన్న నిల్వ దాన్యాన్ని పరిశీలించారు . ధాన్యంలో కొనుగోలు నిలువలకు సంబంధించిన అధికరణం క్షుణంగా పరిశీలించి ధ్యానం విలువల లభ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడుతూ... ఎట్టి పరిస్థితుల్లో కూడా రైతులను కొనుగోలు విషయంలో మోసగించద్దని అన్నారు.జిల్లాలో ఉన్న మిల్లులో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. రెవెన్యూ కలెక్టర్ ఖీమ్యా నాయక్ వెంట సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథం సిబ్బంది ఉన్నారు.

# గణనాథుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**
**- నిమజ్జనం ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధం**
**- సిసి కెమెరాలు నిఘా నిఘాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర**
**- వనపర్తిలో వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతం నల్లచెరువును పరిశీలించిన జిల్లా ఎస్పీ**
**- పోలీసు అధికారులు సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయక నిమజ్జనాలు భక్తిప్రపత్తులతో పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యలకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.గణేశ్ నవరాత్రులు ముగించుకొని వనపర్తి జిల్లాలో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గురువారం రోజు వనపర్తి పట్టణం నల్లచెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను జిల్లా ఎస్పీ గారు ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వశాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్రలో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీలపై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

**- గిరిజన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు చంద్రు నాయక్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని గిరిజన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీ చంద్రు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందని అన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు.వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు.అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను, షెడ్యూల్డ్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు. షెడ్యూల్ ప్రాంతంలో 100% స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం, పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు, అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం, ప్రతి గిరిజన గూడెం, తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం, పోడు భూములకు హక్కులు కల్పిస్తాం, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం, రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు బిజెపి, కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడోద్దని విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అర్జున్ నాయక్, సేవా సంఘం ఉపాధ్యక్షులు, నారాయణ నాయక్ నారాయణ నాయక్, నాయకులు జాత్రు నాయక్, మాజీ జెడ్పిటిసి ధర్మానాయక్, రాంబాబు నాయక్, శివ నాయక్, మత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి





**- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 04 (నిజం చెపుతాం)పార్టీ పటిష్టతకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం దివంగత మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ, గ్రీన్ బెల్ట్ లో దివంగత నేత జగదీశ్వర్ రెడ్డి గారి విగ్రహాన్ని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీ హరి , రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆయన అందరినీ కలుపుకొని పోయే వారని, రాజకీయాలు చేసేవారికి ఆయన పెద్దన్న అని ఆయన చెప్పారు. 2004 నుంచి ఆయనతో నాకు వ్యక్తిగతంగా పరిచయం ఉందన్నారు. స్వయంగా ఆయన తెలంగాణ ఉద్యమకారుడని, అందుకే తెలంగాణ ఉద్యమం సమయంలో ఆయన తెరవెనుక ఉండి సహకరించారని ఆయన చెప్పారు. ఆయన మహబూబ్ నగర్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేశారని గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి , రాష్ట్ర నాయకులు శ్రీ హన్మంతు రావు, నాగర్ కర్నూల్ ఎంపి శ్రీ మల్లు రవి,తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్న రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ, జి.మధుసూదన్ రెడ్డి , యశస్విని రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కోత్వాల్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి , టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు వసంత, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , సిజే బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, నాయకులు గోపాల్ యాదవ్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండి మల్లేష్ యాదవ్ అజ్మత్ అలి , జహీర్, లీడర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలి





**- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం,వాతావరణంలో పలు మార్పులపై గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల,కాలేజీలో ఆక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ ఎండి.అవేజ్ చిస్తీ కార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాతావరణంలో వస్తున్న మార్పుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్లాస్టిక్ వాడకాన్ని క్రమంగా తగ్గించాలని ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతున్నదని అన్నారు. ప్రతీఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు కృషిచేయాలని మొక్కలను విరివిగా పెంచాలని చెట్లను తొలగించవద్దని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు కమ్యూనిటీ ట్రైనర్,సురుపంగ శివలింగం సమన్వయం చేయగా ప్రిన్సిపాల్ మాధవి ఉపాధ్యారాళ్లు మరియు 512 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల రక్తదానం అభినందనీయం




**- టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మరియు డి.ఈ. ఓ బొల్లారం బిక్షపతి.**

మునుగోడు సెప్టెంబర్ 04 (నిజం న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు నందు మెగా రక్తదాన శిబిరాన్ని టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ఆపదలో రక్తం అవసరమైన వారికి సహాయ పడటమే కాక , రక్తదానం చేయడం పట్ల ఉన్న అపోహలను తొలగించినవారవుతారని అన్నారు. సామాజిక సేవ చేయడంలో టి.ఎస్.యు.టిఎఫ్ సంఘాన్ని అగ్రగామిగా నిలుపుతున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమాజాన్ని భాగస్వామ్యం చేసుకుని ఉద్యమిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా ఈ రక్తదానశిబిరాన్ని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి సందర్శించి మాట్లాడుతూ, టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున రక్తదానం చేయడం అభినందనీయమని, ప్రతి సంవత్సరం రక్తదానం చేయడం కేవలం టీ.ఎస్.యు.టి.ఎఫ్ మాత్రమే సాధ్యమని జిల్లా కార్యదర్శి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెల మునుగోడు మండలంలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో పనిచేస్తున్న గేర నరసింహ కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని తన రక్తాన్ని దానం చేయడం మంచి పరిణామమని వారు అన్నారు. రక్తదాత గేర నరసింహ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినమైన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం రక్తాన్ని దానం చేసి అనేక మందిని కాపాడటంలో సహకారిగా ఉంటున్నానని, రక్తం ప్రాణంతో సమానమని రక్తం ఇస్తే ఏదో అయితుందని అపోహను తొలగించడానికి సామాజిక స్పృహలో భాగంగా యు.టి.ఎఫ్ కార్యకర్తగా తనది ఏ.బి పాజిటివ్ రక్త గ్రూప్ అని ఈ గ్రూపు చాలా అరుదుగా ఉంటుందని అందుకే ప్రతి సంవత్సరం రక్తదానం చేస్తూ అనేక ప్రమాదల బారిన పడిన వారికి ఆ రక్తం ఉపయోగపడుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.రాజశేఖర్ రెడ్డి, టి.జి.ఈ.జె.ఏ.సి నల్లగొండ జిల్లా ఛైర్మన్ నాగిళ్ల మురళి, టి.ఎస్.యు.టి.ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి,పెరుమాళ్ల వెంకటేశం,టిఎన్జీఓ జిల్లా జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు భిక్షం గారు,వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రణదేవె, టి.ఎస్.యు.టి.ఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ,నలపరాజు వెంకన్న,రాచమల్ల రమాదేవి,పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ యం. మురళయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎరనాగుల సైదులు, స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్ మరియు టిఎస్‌యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు...

# గురువులను సన్మానించిన సంపత్ రావు స్వర్ణ దంపతులు



డిండి సెప్టెంబర్ 4 నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలోని ఆల్ఫా మోడల్ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న తెడ్లపల్లి అస్మిత్ వెంకట్రావు వారి తల్లిదండ్రులైన సంపత్ రావు స్వర్ణ గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది. ప్రాథమిక విద్య ఇంటికి పునాది లాంటిదని వారు కొనియాడారు. విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి. గురువులను సన్మానించిన పుణ్య దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్, సినీ, లింగమయ్య, భార్గవి, కీర్తి, మహాజున, పూజ, సంధ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూర్(ఎం) సెప్టెంబర్ 4(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన పల్లపు మచ్చగిరి అనారోగ్య కారణంతో మృతి చెందరూ ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి,నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, దండు గోపాల్,ఉడుత సత్తయ్య, మంగ శ్రీనివాస్,పల్లపు అశోక్,మేడి రవి,దండు నవీన్, కొమ్మిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**- అన్నదాన దాత గుండ్ల వెంకటయ్య అండాలు**

నకిరేకల్ సెప్టెంబర్ 4 ( నిజం చెపుతాం ) శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం గుండ్ల వెంకటయ్య అండాలు ( విద్యుత్ శాఖ అధికారి ) గుండ్ల ఉపేందర్ మౌలిక దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం ఘనంగా చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండ్ల సురేష్ వెలిజాల నాగరాజు టేకుల రవి ఉప్పుల రమేష్ గుండ్ల మహేష్ గుండ్ల శంకర్ గుండ్ల కుమార్ గుండ్ల శ్రీకాంత్ గంట యాదగిరి పెరుమాళ్ళ లోకేష్ గుండ్ల బన్నీ తదితరులు పాల్గొన్నారు

# ధర్మశాలను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**- మహాలక్ష్మి ధర్మశాలను మోడల్ ధర్మశాలగా అభివృద్ధి చేస్తా...**

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 04(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలోని స్థానిక గంజ్ ఏరియాలోని మహాలక్ష్మి ధర్మశాలకు పురాతన భవన స్థలంలో నూతన భవనం నిర్మాణం చేసి పూర్వ వైభవం తీసుకొస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ధర్మశాల కమిటీ చైర్మన్ కృష్ణమూర్తి సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శిథిలా వస్థలకు చేరిన పాత ధర్మశాల భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని స్థానిక గంజ్ ధర్మశాల చారిత్రాత్మకమైన మహాలక్ష్మి ధర్మశాల 1962లో ఇక్కడి వ్యాపారస్తుల సహకారంతో నిర్మించారని గుర్తు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆనాడు హైదరాబాద్ స్టేట్ ప్రాంతంలో ఒక భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఆనాడు రైతులు విద్యార్థులు రైలు మార్గం గుండా వచ్చేటువంటి ప్రయాణికులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించారని అన్నారు. ఈ ధర్మశాల దశాబ్దాలుగా వెలుగొంది నటువంటి మహాలక్ష్మి ధర్మశాల స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పడి ధర్మశాలను గత ప్రభుత్వము నిర్లక్ష్యానికి గురి చేసిందని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఈ ప్రాంతంలోని గంజి వ్యాపారస్తులు యొక్క సహకారం తోటి మోడల్ ధర్మశాలగా మార్చి ధర్మశాల పూర్తిస్థాయిలో నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ఆనాటి స్మృతులను పూర్వ వైభవం తెచ్చి భువనగిరి పట్టణంలో ఉన్నటువంటి వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు ఆనాడు ఆధ్యాత్మిక ధార్మిక శుభకార్యాల కోసం ఈ ధర్మశాలను అదేవిధంగా సుదీర్ఘ ప్రాంతాలను కూడా అందుబాటులో తెచ్చి భువనగిరి పట్టణాని కే ఒక వన్నె తెచ్చే విధంగా ఈ ధర్మశాల నిర్మాణం చేపడతామని అన్నారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా దేవా దయ శాఖ మంత్రి కొండ సురేఖ కలిసి కచ్చితంగా నిధులు తెచ్చి ఈ ధర్మశాలను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయించే బాధ్యత నాదని అన్నారు.కార్యక్రమంలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచి కంటి కృష్ణమూర్తి,ధర్మ కర్తలు బెలిదే ఆనంద్,సంతోష్, జూలురు కృష్ణ మూర్తి,రంగ పద్మ,రాష్ట్ర పరిశీలకుడు కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ,మార్కెట్ చైర్మన్ రేఖ బాబు రావు,రంగా కృష్ణ, కూర వెంకటేష్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,రచమల్ల రమేష్,ననం కృష్ణ,పిట్టల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పోరాట ఫలితంగానే లైటింగ్ బోర్డ్స్ తొలగింపు

**- కర్రె ప్రవీణ్ కుమార్**



యాదగిరిగుట్ట,సెప్టెంబర్4(నిజంచెపుతాం)బీజేపీ పోరాట ఫలితంగానే యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి నామాలతో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు అక్రమంగా అమర్చిన లైటింగ్ బోర్డులను తొలగించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణంలో బస్టాండ్ వద్ద బీజేపీ శ్రేణులు బాణసంచా కాల్చి,మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతు.. స్వామి వారి విద్యుత్ స్తంభాలకు లైటింగ్ బోర్డ్ లు అక్రమంగా అమర్చి స్వామివారి ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారు దీనిపైన బీజేపీ మూడు నెలలుగా గట్టిగా పోరాటం చేస్తూ ఈవో ,ఎండోమెంట్ కమిషనర్,ప్రిన్సిపల్ సెక్రెటరీ, దేవాదాయ శాఖ మంత్రి ,సీఎం పేషీ లో ఫిర్యాదు చేశామని,ఎన్నో నిరసన కార్యక్రమాలు చేసి పోరాటం ఫలితంగా బుధవారం రాత్రి లైటింగ్ బోర్డులను దేవస్థానం ఈవో తొలగించారని అన్నారు.అవినీతిపైన పోరాటం చేస్తున్న మాపైన లేనిపోని ఆరోపణలు చేస్తున్న వివిధ రాజకీయ పార్టీలకు మరొకసారి హెచ్చరిస్తున్నాం మేము ఎప్పుడూ ధర్మం వైపు నిలబడతాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యం,జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి,పట్టణ ప్రధాన కార్యదర్శినరేష్ ,కార్యదర్శి ప్రభాకర్, సురేష్ , సీనియర్ నాయకులు శ్రీను,సత్యం,అశోక్, బుచ్చిబాబు, వాసుదేవ రెడ్డి శ్రీశైలం, కార్తీక్ ,విజయ్,వంశీ ,అనిల్, బాలు, ప్రవీణ్,శ్యామ్,శ్రీనాథ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం భాష్యం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





పిఠాపురం కాంసెన్సీ ( నిజం రిపోర్టర్) సెప్టెంబర్ 4 స్థానిక వైయస్సార్ గార్డెన్స్ భాష్యం స్కూల్ పిఠాపురం నందు సెప్టెంబర్ 4వ తారీఖు గురువారం నాడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పాదపూజ నిర్వహించి వారిని ఘనంగా సత్కరించి వారిచే ఆశీర్వచనాలు పొందారు పాఠశాల ప్రిన్సిపాల్ పోలుపర్తి వేణు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తమ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహిస్తామని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గారి వేషధారణలో వచ్చి అందరిని అలరించారు పాఠశాల హెచ్ఎం అరుణ మాట్లాడుతూ తల్లి,తండ్రి తర్వాత గొప్ప స్థానం ఉపాధ్యాయులకే సొంతమని వారిని సత్కరించుకోవడం మన కర్తవ్యం అని ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు వివరించారుభాష్యం సంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ వైస్ చైర్మన్ హనుమంతరావు పాఠశాల జోనల్ ఇంచార్జి శ్రీ గోవింద రాజు ఉపాధ్యాయని ఉపాధ్యాయులందరకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఏర్పాట్లు



కాకినాడ, సెప్టెంబర్ 4 (నిజం ప్రతినిధి): మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా కాకినాడ జే ఎన్ టి యు అలుమ్ని ఆడిటోరియం లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురు పూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 5 వ తేది శుక్రవారం ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

# ప్రాజెక్టు పనులు పురోగతి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలకు రూపకల్పన





కాకినాడ, సెప్టెంబర్ 4 (నిజం ప్రతినిధి): విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం, కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (వీకెపీసీపీఐఆర్ యూడీఏ) బృహత్తర ప్రణాళిక తయారీపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కెఎస్. విశ్వనాథ్ ఐఏఎస్ విశాఖపట్నం నుంచి వర్చువల్ గా హాజరయ్యారు. తొలిత వీకెపీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కెఎస్.విశ్వనాథ్ విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం, కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్టు వివరణ, నేపథ్యాన్ని అధికారులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీస్ చట్టం -2016 నిబంధనల ప్రకారం పీసీపీఐఆర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రాంతానికి 30 సంవత్సరాల పర్స్పెక్టివ్ ప్రణాళిక రూపకల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. దీని ప్రకారం విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం, కెమికల్స్, పెట్రోకెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పెర్స్పెక్టివ్ ప్లాన్-2051, ఆధునికరించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్-2041, డెవలప్మెంట్ ప్లాన్ - 2041 తయారీకి కార్యచరణ ప్రారంభించిందన్నారు. వీకెపీసీపీఐఆర్ యూడీఏకి సంబంధించి విశాఖపట్నం, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో 640 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణంలో 10 మండలాల్లో దీని పరిధి విస్తరించి ఉందని ఆయన వివరించారు. వీకెపీసీపీఐఆర్ యూడీఏకి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా తొలి దశ కింద సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, కె.శ్రీ రమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ.సత్యనారాయణబీ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఏ. రమణారెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, సీపీవో పీ.త్రినాథ్, పాడా పీడీ చైత్ర వర్షిణిబీ ఆర్డీటిపి పి నాయుడు, వీకెపీసీపీఐఆర్ యుడీఏ విశాఖపట్నం ప్లానింగ్ అధికారులు కె.పద్మజ, పి.రోహిణి, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి ఎన్.రేవతి, కౌడా అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 04 నిజం చెబుతాం గూడూరు మండలం లో వివిధ పాఠశాల రావు ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5వ తారీఖున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ ఐదున మీలాద్ ఉల్ నబీ సెలవు ఉన్న సందర్భంగా అనేక పాఠశాలలో ఈరోజే గురుపూజోత్సవాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగామండలంలోని అనేక పాఠశాలలో విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలతో అలంకరించడంతో పాటు ఉదయం నుంచి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడ జరిగింది అదేవిధంగా తమకు విద్యను నేర్పిస్తున్నటువంటి గురువులను పూలదండలతోనూ శాలువాలతోనూ సన్మానించడం జరిగింది. అదేవిధంగా గురువుల లేనిదే తమ జీవితాలు లేవని,, తమ అభివృద్ధికి ఉపాధ్యాయులు కొవ్వతిలా కరిగిపోతూ విద్యార్థుల దీపంలా వెలిగే విధంగా కృషి చేస్తారని గుర్తు చేసుకున్నారు. ఈ భూమి మీద ఉన్నటువంటి అత్యంత ఉన్నతమైనటువంటి బంధాల్లో గురు శిష్యుల బంధం ఎంతో ఉన్నతమైనదని అందుకు గుర్తుగానే గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అనేటువంటి శ్లోకం వచ్చిందని ఈ విధంగా గురువులను సన్మానించుకునే అవకాశం రావడం మా అదృష్టం అంటూ విద్యార్థులు తెలియజేయడం జరిగింది. సన్మానాలను అందుకున్నటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులు తమ బోధించే విద్యలను స్వీకరించి శ్రద్ధగా నేర్చుకొని ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు గురువులకు చదువుకున్న పాఠశాలకు తమ సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ , షాహిదాలి లక్ష పతి , ఫరూక్ సుజాత, సత్యనారాయణ, మంగీలాల్, రవిచంద్ర,మండల వెంకటేశ్వర్లు, ఆనంద్,జగ్గయ్య, ఏం రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# లారీ డ్రైవర్ గుండె పోటుతో మృతి .స్పందించిన వేలేరు ఎస్. ఐ. సురేష్

. వేలేరు సెప్టెంబర్ 4(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో నల్లగొండ జిల్లా దామెర చర్ల ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ తన లారీలో నిన్నటి రోజు సిమెంట్ బస్తాలను స్థానిక వేలేరు మండలంలోని పిచర గ్రామంలో అన్లోడ్ చేసి వస్తున్న క్రమంలో లారీ నడుపుతున్న సమయంలోనే మల్లికుదుర్ల గ్రామం వద్ద సదరు లారీ డ్రైవర్ శ్రీనివాస్ కి గుండెపోటుతో లారీలోనే మరణించాడు. సమాచారం అందుకున్న వేలేరు ఎస్.ఐ సురేష్ తన సిబ్బందితో కలిసి వెళ్లి లారీలో మృతదేహాన్ని తన సిబ్బంది మరియు స్థానికులతో కలిసి లారీ నుండి దింపి టాటా మ్యాజిక్ ఆటో వ్యాన్ లోకి ఎక్కించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారందించి డ్రైవర్ మృతదేహాన్ని ఎంజిఎం తరలించారు. ఈ సంఘటనపై వేలేరు ఎస్సై సురేష్ వేగంగా స్పందించి, మృతదేహాన్ని లారీ నుండి వ్యాన్ లోకి ఎక్కిచడంలో ఎస్. ఐ.సురేష్ యే స్వయంగా పాల్గొనడం పట్ల స్థానికులు ఎస్. ఐ సురేష్ కు అభినందించారు.




విగతజీవిగా పడి ఉన్న శ్రీనివాస్

# చందియా నాయక్ కాలనీలో ఘనంగా అన్నదానం

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 04 నిజం న్యూస్ : మరిపెడ పట్టణ కేంద్రంలోని (రామవిలాస్ వీధి) చందియా నాయక్ నగర్ వీధిలో ఘనంగా అన్నదానం నిర్వహించారు.విగ్రహ దాత గుండగాని సుందర్ మరియు చందియా నాయక్ యూత్ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూత్ సభ్యులు భక్తి శ్రద్ధలతో 11వ రోజులు పూజలు చేసి అందరు సుఖ సంతోషాలతో అష్ట ఆరోగ్యలతో జీవించాలని ఆ వినాయకుడి ఆశీర్వాదం పొందలని గురువారం రోజు అన్నదానం నిర్వహించామన్నారు. కాలనీవాసులు అన్నదాననికి విచ్చేసి విజయవంతం చేశారని, ఆ విఘ్నేశ్వరుడి దీవేనలు అందరి పై ఉండాలని ప్రార్థిస్తున్నామనీ కమిటి బాధ్యులు తెలిపారు. ఈ అన్నదానం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన యూత్ సభ్యులు బదావత్ కృష్ణ, మౌర్య గోపాల్, మౌర్య దీపక్, ఇస్లావత్ నాగేష్,గూగులోతు శ్రీకాంత్ నాయక్, బదావత్ ఈశ్వర్ చంద్ర,గొడుగు సాయి, మణి, పూసపాటి అర్జున్,బొల్లికొండ భాస్కర్, బానోతు శ్రీ కుమార్, బానోతు ఉదయ్,గుండగాని స్టాలిన్, మూడ్ జాశ్విత్ చౌహాన్, గుగులోతు కార్తీక్, గూగులోతు శోభా రాణి, మౌర్య శారద, గూగులోతు అమ్మి ,భారతి,రాజేశ్వరి,గుగులోతు పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# జడ్చర్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత..

**- హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి**
**- అనిరుధ్ రెడ్డి పనితీరుపై ప్రశంసలు కురిపించిన మంత్రి**
**- జడ్చర్లలో అగ్నిమాపక కేంద్ర భవనం,**
**- సెట్విన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన శ్రీహరి**





జడ్చర్ల, సెప్టెంబర్ 4: (నిజం చెపుతాం ) తాను రాష్ట్ర మంత్రి కావాలని అందరికంటే ముందుగా కోరుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి తాను మంత్రి అయితే తన శాఖలకు సంబంధించిన నిధుల్లో ముందుగా జడ్చర్లకు ప్రాధాన్యతను ఇస్తానని హామీ ఇచ్చానని రాష్ట్ర పశుసంవర్థక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖామంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారంగానే తన శాఖలకు సంబంధించిన పనుల్లో జడ్చర్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు.. జడ్చర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన సెట్విన్ సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని గురువారం మంత్రి శ్రహరి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగానే మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముదిరాజు బిడ్డ శ్రీహరి గారికి మంత్రి పదవి రావాలని మొదటగా ఆడిగిన వ్యక్తి నా సోదరుడు అనిరుద్ రెడ్డేనని గుర్తు చేశారు. తనకు కేటాయించిన నాలుగు శాఖలలో జడ్చర్ల నియోజకవర్గానికి ఏ శాఖ నుంచి నిధులు కావాలన్నా పూర్తిస్థాయిలో కేటాయిస్తానని చెప్పారు. తన సొంత నియోజకవర్గం మక్తల్ వెళ్లాలంటే జడ్చర్ల మీదుగా వెళ్లాలని, అందుకే మొదటగా జడ్చర్ల నియోజకవర్గానికే పూర్తిస్థాయి నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. "యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ముందడుగు వేస్తోంది. ఈ శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు టెక్నికల్ స్కిల్స్, స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయి. జడ్చర్లలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం వందలాది నిరుద్యోగులకు ఆశాకిరణంగా నిలుస్తుంది" అని అభిప్రాయపడ్డారు. దేశంలోనే తొలిసారిగా చేపలు పట్టే కులానికి చెందిన వ్యక్తికి చేపల శాఖ వచ్చిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపపిల్లలను తక్కువగా వదిలి ఎక్కువ వదిలినట్లు లెక్కలు రాసుకొనేవారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం ఈ పనిని పారదర్శకంగా చేపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న 42 వేల చెరువుల్లో వదలడానికి అవసరమైన రూ.123 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే మంజూరు చేసారని తెలిపారు. ప్రస్తుతం మొదటి బ్యాచ్ శిక్షణకు సంబంధించిన ఖర్చు రూ.4.50 లక్షలు తానే భరిస్తానని ప్రకటించారు. ఈ కేంద్రాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మంచి నైపుణ్యం ఉపాధి పొందాలని అనిరుధ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి తోపాటుగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహిళా సంఘం మీటింగ్ కి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నీ ముఖ్య అతిథులుగా ఆహ్వానం..

జడ్చర్ల సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో తేదీ 07-09-2025 ఆదివారం మధ్యాహ్నం 01:00 గంటలకు నిర్వహిస్తున్న మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ మహిళా సంఘం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నీ, మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోరేపల్లి రవీందర్ ముదిరాజ్ , మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రజినీకాంత్ , పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత , ఉపాధ్యక్షురాలు రేవతి ,యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ , తదితరులు.



# లంబాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి

## -9న జరిగే లంబాడీల శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి




తొర్రూరు సెప్టెంబర్ 04 (నిజం చెప్పుతాం) లంబాడీలు ఉద్యమాలకు సిద్ధం కావాలని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్- జేఏసి) రాష్ట్ర కన్వీనర్లు భూక్య జై సింగ్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, విఎన్ నాయక్ పోరిక లు కోరారు. సుప్రీం కోర్టులో లంబాడీలపై కొయ,గోండు నాయకులు వేసిన కేసుకు నిరసనగా ఈనెల 9న హన్మకొండలో ఏకశిలా పార్కు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పదివేల మంది లంబాడీలు కలిసి శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడి బంజారా,సుగాలి కులాలను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు లు కుట్ర చేస్తున్నారని,రాష్ట్ర విభజన తర్వాత లంబాడి, సుగాలి, బంజారా వర్గాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల రాజకీయ అవకాశవాదం కోసం పిటిషన్ వేశారని,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు కూడా భారతదేశంలో అంతర్భాగ రాష్ట్రాలేనని కనీస అవగాహన లేని నాయకులు సోయం బాబురావు, తెల్లం వెంకటరావు అని విమర్శించారు.లంబాడీల వల్ల హక్కులు కోల్పోతున్నామని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఏజెన్సీ ఏరియాలో వంద శాతం ఏజెన్సీలకే ఉద్యోగాలు కల్పించే జీవో 3 సుప్రీంకోర్టు కొట్టి వేస్తే ఎన్నడూ కూడా ఈ ఆదివాసి ఎమ్మెల్యేలు మాట్లాడలేదని,ఆ జీవో పునర్దించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి, సుప్రీంకోర్టులను ఆశ్రమించింది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కొంతమంది స్వార్థపరులు కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారిపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో లంబాడి బంజారాలు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ జేఏసీ కో కన్వీనర్ బానోత్ వెంకన్న నాయక్,నాయకులు ధరావత్ కిషన్ నాయక్, ధరావత్ జై సింగ్ నాయక్, మాలోత్ కాలు నాయక్, ధరావత్ భీమా నాయక్, గుగులోత్ శంకర్ నాయక్, ధరావత్ నెహ్రు నాయక్, డివో శంకర్, భానోత్ రెడ్యా నాయక్, జాటోత్ స్వామి నాయక్,ధరావత్ బాలు నాయక్, భోజు నాయక్, ఎం.బాబురావు,జాటోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదానం..



తొర్రూర్ టౌన్ సెప్టెంబర్ 4(నిజం చెపుతాం) మున్సిపాలిటీ కేంద్రంలోని భగత్ నగర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక అసోసియేన్ ఆధ్వర్యంలో ఇంద్రసేన రెడ్డి ధనలక్ష్మి ,నగేష్ చందన మరియు కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పది అని వివరించారు. భగత్ నగర్ కాలనీ ప్రజలు సంతోషంగా ఆనందంగా ఉండాలని వారు కొనియాడారు. కులమతుబేదాలు లేకుండా ఈ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో సోమ హరిప్రసాద్ శ్రావణి కృష్ణ ప్రసాద్ శ్రీవాణి నిమ్మల శేఖర్ సంధ్య నిమ్మల యాకన్న కవిత, శ్రీనివాస్ సుజాత, మధు లక్ష్మి, సురెందరు చంద్రకళ, సుభాషిని, ముఖ్య వెంకటయ్య, దడగల. వెంకన్న, శ్రీనివాస చారి, ఐలయ్య, సుమన్, వెంకన్న, అర్చకులు రాంబాబు గారి ఆధ్వర్యంలో పూజలు ఘనంగా జరిగాయి.



## ఏటూరు నాగారం మండలం లోని మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు

**- మీ-సేవ కేంద్రాల నిర్వాహకులతో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

ఏటూరు నాగారం, సెప్టెంబరు 4 (నిజం న్యూస్) ఏటునాగారంలోని మీసేవ కేంద్రంలో నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మీసేవ కేంద్రాల నిర్వాహకు లను ఈ–డిస్టిక్ మేనేజర్ దేవేందర్ హెచ్చరించారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం లో ఉన్న మీ–సేవ కేంద్రాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేటర్లు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అన్నిరకాల మీసేవ, భూభారతి, మిగ తా ఆన్లైన్ సర్వీసులను ప్రజలకు అందించాలన్నారు. మీసేవ సెంటర్లలో తప్పకుండా సిటిజన్ చార్టర్, భూభారతికి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తహసీల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్సెంటర్ల ఫోన్ నంబర్లు ఉండేవిధంగా చూడాలన్నారు. కల్యాణలక్ష్మి, డెత్ సర్టిఫికెట్లలో ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్నదృష్టా త్వరలో మండలంలో కొత్త ఆధార్ సెంటర్ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆయన వెంట మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్, మీ–సేవ కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## పోలారం క్రాస్ రోడ్ వద్ద ప్రమాదం

**- 108 సిబ్బంది చాకచక్యంతో తప్పిన ప్రాణాపాయం**



కొత్తగూడ మండల రిపోర్టర్ %-% సెప్టెంబర్ 4 ( నిజం న్యూస్)కొత్తగూడ మండలం పోలారం క్రాస్ రోడ్ సమీపంలో గురువారం ఉదయం ఓ దుర్ఘటన చోటుచేసుకుంది. రోడ్డుపై అకస్మాత్తుగా కోతులు అడ్డం రావడంతో బైక్ నియంత్రణ తప్పి స్కిడ్ అయ్యింది. ఈ ప్రమాదంలో పోలారం గ్రామానికి చెందిన రవి తీవ్రంగా గాయపడ్డాడు.అప్రమత్తంగా స్పందించిన 108 అంబులెన్స్ సమయానికి అక్కడికి చేరుకొని గాయపడిన రవికి ప్రథమ చికిత్స అందించింది. రక్తస్రావం ఆగేలా అత్యవసర వైద్యం అందించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రవి, పైలట్ ఫక్రుద్దీన్ చాకచక్యంతో వ్యవహరించారు. అనంతరం గాయపడిన రవిని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.వారి వేగవంతమైన సేవలతో రవికి ప్రాణాపాయం తప్పింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు 108 సిబ్బంది చేసిన సేవలను అభినందిస్తూ, "సమయానికి అంబులెన్స్ చేరకపోతే ప్రాణ నష్టం తప్పేది కాదు" అని కృతజ్ఞతలు తెలిపారు.

## క్విజ్ పోటీలో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 4(నిజం న్యూస్) ఎల్.ఐ.సి నర్సంపేట ఏ బ్రాంచ్ వారు తమ సంస్థ 69వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థుల కోసం క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి తొలి స్థానాలను సాధించారు.విజేతలకు ఎల్.ఐ.సి ప్రతినిధులు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ "విద్యార్థులు కృషితో ముందుకు సాగి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి" అన్నారు.ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ గారు మాట్లాడుతూ "విద్యార్థులు తమ కర్తవ్యాన్ని సమర్పణతో నిర్వర్తిస్తే ఇలాంటి విజయాలు స్వయంగా వచ్చి తలుపుతడతాయి" అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల విజయం పట్ల ఆనందం వ్యక్తం చేసి వారికి మరిన్ని శిఖరాగ్ర విజయాలు అందాలని ఆకాంక్షించారు

## సోమారం గ్రామంలోమహా అన్నదానం..




తొర్రూర్ సెప్టెంబర్ 04 (నిజం చెప్పుతాం) మండలంలోని సోమారం గ్రామంలో గురువారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సోమరం గ్రామంలో జరిగిన అన్నదానంలో పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, కుమార్తె కాకిరాల దుర్గ భవాని, దిలీప్, కాకిరాల అమృత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన వేడుకకు ముఖ్యఅతిథిగా తోరూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అన్నదానం చేస్తే మహా పుణ్యం అని అభివర్ణించారు. ఈ సందర్భంగా కాకిరాల హరి ప్రసాదరావు మాట్లాడుతూ మా తల్లి కాకిరాల అనసూర్యమ్మ జ్ఞాపకార్థం సొంత గ్రామ ప్రజలకు మనుమడు మనమరాలైన దుర్గ భవాని, అమృత్ కుమార్ సొంతంగా టిఫిన్ బాక్సులను అందజేశారని హరిప్రసాద్ తెలిపారు. గ్రామంలో ఇంకా మరిన్ని సేవలు చేసే భాగ్యాన్ని గణపతి అందించాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామ ప్రజలు రైతులు సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని గ్రామ ప్రజలకు దీవెనలు అందించాలని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ మాజీ సర్పంచ్ సంపత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుడికి పంచలోహ గద బహూకరణ





బయ్యారం:సెప్టెంబర్. 04.(నిజం చెపుతాం)హనుంతుడికి తమ మొక్కు చెల్లించేందుకు శ్రీ కోదండ రామాలయంలోని హనుమంతుడికి పంచలోహ గదను బయ్యారం మండల కేంద్రం కాకతీయ నగర్ కాలానికి చెందిన నంబూరి రామకృష్ణ, సరస్వతి దంపతులు ఆలయ కమిటీ వారికి అందించారు.ఈ సందర్భంగా రామాలయ అర్చకులు సుదర్శనాచార్యులు గద బహూకరణ దాతలకు,ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆ కుటుంబ సభ్యులకు ఘనంగా ఆహ్వానం పలికి,పూజలు నిర్వహించి గదను హనుమంతునికి బహుకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గాధె కృష్ణారెడ్డి,పెద్దినేని వెంకటేశ్వరరావు,కొల్లా వెంకటేశ్వరావు,వైయస్ రెడ్డి,తిరుమల చంద్రా రెడ్డి,నంబూరు మధు,ఎల్లావుల మల్లయ్య, వేమిశెట్టి కోటేశ్వరరావు,పుట్టకుంట సత్తిబాబు,నంబూరి వెంకటపిచ్చయ్య,తిరుపతి రావు, సోమిరెడ్డి,బుచ్చయ్య,పాండవుల లింగయ్య,తిరుపతి,మాధవరావు,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై గోదావరిఖని వన్ టౌన్ పోలీసుల ఆకస్మిక దాడి

రామగుండం సెప్టెంబర్ 4, (నిజం న్యూస్) ఏడుగురు పేకాట రాయుళ్ళ అరెస్ట్.11,840 రూ.ల నగదు,07 మొబైల్ ఫోన్ లు స్వాధీనంగోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ గాంధీ నగర్ (వంక బెండు)ప్రాంతం లోని ఒక ఇంట్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసి,పేకాట ఆడుతున్న ఏడుగురు జూదరులని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి,11,840 రూ.ల నగదు,07 సెల్ ఫోన్ లు పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.పట్టుబడిన వారిని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని1టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.

నిందితుల వివరాల

ఏ-1) దాసరి శ్రీనివాస్, సన్నాఫ్,లేట్ రామదాసు,45 సంవత్సరాలు,కులం:ఎస్ సి-మాదిగ ఓసిసి. కూరగాయల విక్రేత ఆర్/ఓ హౌస్ నెంబర్.19-3-131, గాంధీనగర్,వంక బెండు దగ్గర,గోదావరిఖని.

ఏ-2)దుగ్యాల మొండయ్య,సన్నాఫ్ లేట్,ముత్తయ్య,52 సంవత్సరాలు, కులం: ఎస్ టి ఎరుకల ఓ సి సి.ఆటో డ్రైవర్ ఆర్/ఓ హౌస్ నెంబర్ 5-1-183/సి/3, కృష్ణానగర్,నా ఏట్ సాయిబాబా గుడి దగ్గర,ప్రగతినగర్, గోదావరిఖని.

ఏ-3) పాశం విక్రమ్ సన్నాఫ్,లేట్ పూర్ణయ్య,37 సంవత్సరాలు,కులం: యాదవ్ ఓసిసి.డ్రైవర్ ఆర్/ఓ హౌస్ నెంబర్.19-2-330, అశోక్నగర్,గోదావరిఖని.

ఏ-4)మహ్మద్ రియాజ్ సన్నాఫ్,లేట్ హైమద్,43 సంవత్సరాలు,కులం: ముస్లిం ఓసిసి.డ్రైవర్ ఆర్/ఓ,హౌస్ నెంబర్. 19-2-210, అశోక్నగర్, గోదావరిఖని.

ఏ-5) దాసరి ప్రశాంత్, సన్నాఫ్ రాయనర్సు,30 సంవత్సరాలు,కులం:ఎస్ సి-మాల, ఓసిసి:సింగరేణి లిమిటెడ్ ఉద్యోగి ఆర్/ఓ హౌస్ నెంబర్, డీ-281,గాంధీనగర్, గోదావరిఖని.ఏ-6) నేరెళ్ల తిరుపతి, సన్నాఫ్ రాజయ్య,40 సంవత్సరాలు,కులం:గౌడ్స్ ఓసిసి.ఆటో డ్రైవర్ ఆర్/ఓ హౌస్ నెంబర్.19-3-158/3, మార్కండేయ కాలనీ, గోదావరిఖని.ఏ-7) మాతంగి ఓదెలు సన్నాఫ్ రాజయ్య,46 సంవత్సరాలు,కులం:ఎస్ సి-మాదిగ ఓసిసి.హమాలీ ఆర్/ఓ హౌస్ నెంబర్.8-2-156, వినోభానగర్,గోదావరిఖని.

## గురుపూజోత్సవం సందర్బంగా గురువులకు సన్మానం




బయ్యారం:సెప్టెంబర్. 04. (నిజం చెపుతాం)సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా అందించిన సేవల స్ఫూర్తిని మననం చేసుకుంటూ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు విల్ పవర్ యూత్ అసోసియేషన్ స్వచ్చంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తుగా గురుపూజోత్సవం సందర్బంగా పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు బావ్ సింగ్, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ అంగన్వాడి ఉపాధ్యక్షురాలు సుమిత్రలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విల్ పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మంగునాథ్ రాథోడ్, ఉపాధ్యక్షులు గణేష్, కార్యదర్శి సాయికుమార్, శ్రీకాంత్, రవి, వీరన్న, మంగిలాల్, గాంధీ, తండా పెద్దలు, లక్ష్మణ నాయక్,మల్సూర్ నాయక్,గ్రామపంచాయతీ కార్యదర్శి శాంత కుమారి,గ్రామపంచాయతీ సిబ్బంది హరి పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




ఏటూరు నాగారం సెప్టెంబర్ 4(నిజం చెపుతాం) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు "సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి"ని పురస్కరించుకొని కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి.రేణుక చిత్ర పటానికి పూలమాల ఆవిష్కరించి, మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచ మేధావులలో ఒకడుగా గుర్తించబడినటువంటి మేధావి అని ఒక ఉపాధ్యాయ స్థాయి నుంచి దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిని అలంకరించి ఆ పదవికి వన్నెతెచ్చాడని కొనియాడారు. అనంతరం విద్యార్థులు అధ్యాపకులందరికీ శాలువ, పుష్పగుచ్చాలతో సన్మానించి అధ్యాపకుల ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్, డి .నవీన్, సిహెచ్. వెంకటయ్య, డాక్టర్, పి. జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేష్, శ్రీధర్ ,రాజశేఖర్, భావన, భాస్కర్, భారతి , శ్రీకాంత్ మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## పెరల్ పాఠశాలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం






హుజూర్ నగర్ , సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం )పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ మురుగన్ పిళ్లే, ప్రెసిడెంట్ డిసీ ప్రకాష్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధి, విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడేది ఉపాధ్యాయులే అన్నారు. గొప్ప ఉపాధ్యాయుడు ,మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినో త్సవం గా జరుపుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. గణేష్ నవరాత్రి లో భాగంగా పాఠశాలలు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం చేశారు. అలాగే కేరళలో జరుపుకునే ఓనం పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఝాన్సీ, వందన,సంధ్య, అరుణ ,శ్రావణి, అనూష , హైమావతి, విద్యార్థులు పాల్గొన్నారు

## 15000 పలికిన మోడరన్ విద్యా గణపతి లడ్డు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 4..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల్లో హాస్టల్ విద్యార్థుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన విద్యా గణపతి లడ్డుకు గురువారం వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఇంటర్ విద్యార్థులు 15 వేలకు విద్యా గణపతి లడ్డూను సొంతం చేసుకున్నారు . ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థలు అధినేత డాక్టర్ లయన్ జివిరావు మాట్లాడుతూ... గణపతి ఉత్సవాలు ఆధ్యాత్మిక భావనతోపాటు, ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. తమ విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ పాల్గొన్నారు.



## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

తెలంగాణ నుండి మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలజ్ కర్ర వినాయకుడి దర్శనానికి వెళ్లిన భక్తుల వాహనం ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. నిజామాబాద్ జిల్లాలోని వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామం నుండి 15 మంది భక్తులు మూడు కార్లలో నిన్న ఉదయం బయలుదేరారు. మహారాష్ట్రలోని పాలజ్ కర్ర వినాయకుడిని దర్శించుకున్న అనంతరం సాయంత్రం తిరుగు ప్రయాణం ప్రారంభించారు. మహారాష్ట్రలోని బోకర్ తాలూకా నందా గ్రామం వద్ద వారు ప్రయాణిస్తున్న కారు, రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుండి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.